సాక్షి 24|7

వరంగల్ అర్బన్

బుధవారం 3-1-2018

క్రిస్టియన్ కాలనీలో నిర్మించిన మరుగుదొడ్డి



స్వచ్ఛ సర్వేక్షణ్‌పై చైతన్యం కల్పించాలి

గ్రేటర్ వరంగల్ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మంచి ర్యాంకు సాధించే విధంగా అధికార యంత్రాంగం ప్రజల్లో చైతన్యం తేవాలి. పారిశుద్ధ్య సమస్యలను తెలిపేందుకు ప్రజలు స్వచ్ఛత యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. నగరంలో 1969 టోల్ ఫ్రీ నంబర్‌కు కూడా ఫోన్ చేయొచ్చు. ప్రజలు తమ తమ ప్రాంతాల్లో ఉన్న పారిశుద్ధ్య సమస్యలను మొబైల్ ఫోన్ నుంచే పంపేందుకు వీలుగా రూపొందించిన వరంగల్ సిటిజన్ బడ్డీ యాప్‌ను వినియోగించుకోవాలి.

– అమ్రపాలి, కలెక్టర్

- వివరాలు 7లో▸

స్థానచలనం

- జనగామ, జయశంకర్, మహబూబాబాద్ కలెక్టర్ల బదిలీ
- పెద్దపల్లికి శ్రీదేవసేన.. ఇతర పోస్టుల్లోకి మురళి, ప్రీతిమీనా
- వీరి స్థానంలో ఇన్‌చార్జి కలెక్టర్ల నియామకం
- జయశంకర్‌కు జిల్లాకు కర్ణన్.. జనగామకు అనితారామచంద్రన్
- మహబూబాబాద్‌కు లోకేశ్ కుమార్
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

సాక్షి ప్రతినిధి, వరంగల్:

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ముగ్గురు కలెక్టర్లు ఏకకాలంలో బదిలీ అయ్యారు. జనగామ కలెక్టర్ అల్లమరాజు శ్రీదేవసేన.. పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. జయశంకర్ కలెక్టర్ ఆకునూరి మురళి స్టేట్ ఆర్కీవ్స్ డైరెక్టరుగా, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.

నలుగురు ఇన్‌చార్జిలే..

పునర్విభజన తర్వాత ఓరుగల్లు జిల్లా వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్,

- మిగతా 2లో▸

ఓడీఎఫ్‌గా

గ్రేటర్ సిటీ..

- కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ డిక్లరేషన్
- క్యూసీఐ నివేదికపై సంతృప్తి
- స్వచ్ఛసర్వేక్షణ్‌లో మెరుగుపడనున్న ర్యాంకు
- ఒకటి, రెండు రోజుల్లో సర్టిఫికెట్

వరంగల్ అర్బన్: మహత్తర ఘట్టం ఎలాగోలా ముగిసింది. గ్రేటర్ వరంగల్‌ను బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత నగరం (ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ సిటీ)గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ) సమర్పించిన నివేదికపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సంతృప్తి వ్యక్తం చేయడంతోపాటు ఓడీఎఫ్ ఓరుగల్లుగా డిక్లరేషన్ ఇచ్చింది. ఇప్పటికే వరంగల్ అర్బన్‌ను రాష్ట్రంలోనే తొలి ఓడీఎఫ్ జిల్లాగా ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా.. అర్బన్ జిల్లాతోపాటు వరంగల్ రూరల్ జిల్లాలోని

- మిగతా 2లో▸

ఆస్తి కోసం ఘాతుకం

రక్తసంబంధాన్ని మరిచి కిరాతకం

- 3లో▸

- కాజీపేట సోమిడిలో కుమారుల చేతిలో వృద్ధ దంపతుల దారుణ హత్య
- జయశంకర్ జిల్లాలో సోదరుడి చేతిలో చెల్లెలి సజీవ దహనం
- మృతురాలు తెలంగాణ జాగృతి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు



1. సోమిడిలో రోదిస్తున్న బంధువులు
2. మృతులు ఎల్లయ్య, పూలమ్మ (ఫైల్)
3. మృతురాలు సారక్క (ఫైల్)

ఓడీఎఫ్‌గా 'గ్రేటర్' సిటీ..

▸మొదటిపేజీ తరువాయి

కొన్ని గ్రామాలతో కలిసి ఉన్న గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌కూ ఓడీఎఫ్ ఘనత దక్కింది. ఒకటి, రెండు రోజుల్లో కేంద్రం వెల్లడించిన డిక్లరేషన్ సర్టిఫికెట్ గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యాలయానికి చేరుతుందని అధికారులు తెలిపారు. ఆరు నెలలకోసారి క్యూసీఐ.. మహా నగరంలో ఓడీఎఫ్‌పై సర్వేచేస్తూ వివరాలను వెల్లడిస్తోంది. ఈలోగా పెండింగ్‌లో ఉన్న పేదల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వందశాతం పూర్తి చేయాలని గ్రేటర్ పాలక, అధికార వర్గాలు నిర్ణయించాయి.

స్వచ్ఛభారత్ లక్ష్యంగా....

దేశాన్ని పరిశుభ్రంగా మార్చాలన్న ఆశయంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2014 అక్టోబర్ 2 (గాంధీ జయంతి)న స్వచ్ఛభారత్ పథకాన్ని అమలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రతి పేద కుటుంబానికి మరుగుదొడ్డి కోసం రూ.12 వేల నిధులు మంజూరు చేశాయి. ఈ మేరకు మూడేళ్లలో గ్రేటర్ వరంగల్‌కు రూ.10.12 కోట్లు మంజూరయ్యాయి. ఈ క్రమంలో రెండున్నరేళ్లగా పేదల్లో చైతన్యం కల్పిస్తూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టారు. ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలని లక్ష్యంగా పెట్టుకుని 14,463 నిర్మాణాలను పూర్తి చేశారు. 2,736 ఇన్ శానిటరీ మరుగుదొడ్లను నిర్మించారు. ఫిర్యాదులు, అభ్యంతరాలను పక్షం రోజుల గడువుతో ఆహ్వానించారు. స్లమ్ లెవల్, పాఠశాలలు, సమాఖ్యల నుంచి తీర్మానపత్రాలను స్వీకరించారు. 2017ఆగస్టు12న ప్రిలిమినరీ ఓడీఎఫ్ నోటిఫికేషన్ చేశారు. తిరిగి నవంబరు 18న గ్రేటర్ ఓడీఎఫ్ ఫైనల్ నోటిఫికేషన్ వెల్లడించారు. అంతేకాకుండా.. డిసెంబర్ 5న గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమోదముద్ర వేశారు. డిసెంబర్ 21న కేంద్ర ప్రభుత్వం నియమించిన క్యూసీఐ సీనియర్ అసెసెర్ భరత్ ఆధ్వర్యంలో నగరంలోని మార్కెట్లు, బస్, రైల్వే స్టేషన్లు, దేవాలయాలు, పేదల కాలనీల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు, పబ్లిక్ టాయిలెట్లు తదితర అంశాలపై క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. రెండు రోజుల పాటు బహిరంగ మల,మూత్ర విసర్జనపై పర్యవేక్షించారు. డాక్యుమెంటరీలను పరిశీలించారు. ఎట్టకేలకు క్యూసీఐ నివేదికతో కేంద్రం ఓరుగల్లు ఓడీఎఫ్‌గా డిక్లరేషన్ ఇచ్చింది.

'మరుగు'న పడ్డ వాస్తవాలు..

కేంద్ర ప్రభుత్వం ఓడీఎఫ్ ఓరుగల్లుగా డిక్లరేషన్ ప్రకటించినప్పటికీ.. వాస్తవాలు కొన్ని మరుగున పడ్డాయనడంలో సందేహం లేదు. గ్రేటర్ వరంగల్ పరిధిలో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని ఇళ్లు 25 వేల వరకు ఉంటాయని అంచనా. తొలి దఫా 14,463 మరుగుదొడ్లను నిర్మించారు. మరో 6 వేల లబ్ధిదారులకు సంబంధించి విచారణ పూర్తికాగా.. ఆన్‌లైన్‌లో నమోదయ్యాయి. ఆరు నెలలుగా కొత్తగా 3 వేల మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకోకుండా మరో 3 వేల మంది పేదలు ఉన్నారు. వివాదాస్పద స్థలాల్లో గుడిసెలు వేసుకున్న, చెరువు శిఖంలో, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఇళ్లను కట్టుకున్న లబ్ధిదారులు చాలామందికి మరుగుదొడ్లు లేవు. మరో 12వేల మరుగుదొడ్లను నిర్మించాల్సి ఉంది. ఇళ్ల నుంచి నేరుగా కాల్వల్లో మల,మూత్రాలు విడుదల చేస్తున్న 10 వేల పైచిలుకు ఇళ్లకు సెప్టిక్ ట్యాంక్‌లు నిర్మించాల్సి ఉంది. అయితే.. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పథకం ప్రక్రియ నిరంతరంగా సాగుతుందని పేర్కొనడం గమనార్హం.

ఓడీఎఫ్‌కు దోహదపడిన అంశాలు

- మొత్తం వ్యక్తిగత మరుగుదొడ్లు 15,043 కాగా.. ఇందులో 14,463 పూర్తయ్యాయి, 580 పురోగతిలో ఉన్నాయి.
- పబ్లిక్ టాయిలెట్లు మొత్తం 45 ఉండగా.. అందులో 40 ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. మూడు పురోగతిలో ఉండగా.. రెండు ప్రాంతాల్లో స్థల వివాదంతో పనులు ప్రారంభం కాలేదు.
- కమ్యూనిటీ టాయిలెట్లు ఎనిమిది నిర్మించాల్సి ఉండగా.. ఇందులో ఒకటి పూర్తయింది. ఏడు పురోగతిలో ఉండగా, వివాదం నేపథ్యంలో రెండింటి పనులు నిలిచిపోయాయి.
- షీ టాయిలెట్లు తొమ్మిది ఉండగా.. ఒకటి పూర్తయింది. ఏడు పురోగతిలో ఉండగా, ఐదింటి నిర్మాణాలు స్థల వివాదాలతో నిలిచిపోయాయి.
- ఈ-టాయిలెట్లు ఐదు నిర్దేశించుకోగా.. అన్నింటి నిర్మాణాలు పూర్తయ్యాయి.
- పెట్రోల్ పంపుల్లో 44 ఉండగా, అన్ని బంకుల్లో మరుగుదొడ్లను అందుబాటులోకి తెచ్చారు.

చాలెంజ్‌గా తీసుకుని టార్గెట్ పూర్తి చేశాం



స్వచ్ఛభారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం గ్రేటర్ వరంగల్‌ను ఓడీఎఫ్‌గా డిక్లరేషన్ ఇవ్వడం సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమం రెండేళ్లగా నత్త నడకన సాగింది. మంత్రి కేటీఆర్ దిశానిర్దేశం, పేద ప్రజల సహకారంతో ఓడీఎఫ్ టార్గెట్‌ను చాలెంజ్‌గా తీసుకుని కేవలం మూడు నెలల్లో పూర్తి చేశాం. ప్రత్యేకంగా కమిషనర్, ఇంజినీర్లు, మెప్మా సిబ్బంది కృషి ఎంతగానో ఉంది. – నన్నపునేని నరేందర్, మేయర్

స్పందించకుంటే చర్యలు తప్పవు

- 9న ఒక నెల జీతం చెల్లించాలి
- 10న జరిగే సమావేశానికి రండి
- నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
- బిల్ట్ యాజమాన్యంపై మంత్రుల ఫైర్



యూనియన్ల నాయకులు, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

సాక్షి ప్రతినిధి, వరంగల్: నెలరోజులుగా బిల్ట్ కార్మికులు చేస్తున్న దీక్షలు, యాజమాన్య నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మొండివైఖరి వీడి కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. బిల్ట్ పునరుద్ధరణ, కార్మికుల పెండింగ్ జీతాల సమస్యలపై డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, గిరిజన శాఖమంత్రి చందూలాల్ ఆధ్వర్యంలో బిల్ట్ కంపెనీ ప్రతినిధులు, కార్మిక నాయకులతో మంగళవారం సచివాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా కమలాపూర్ రేయాన్స్ ఫ్యాక్టరీ(బిల్ట్-బల్లాపూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్) కార్మికుల పట్ల కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్య ధోరణిపై ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, హోంమంత్రి, కార్మిక శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, గిరిజన, పర్యాటక శాఖ మంత్రి చందూలాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 32 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని కార్మికులు మంత్రులకు తమ గోడు వెల్లబోసుకున్నారు. వేతనాలు ఇవ్వమని అడిగితే డెడ్‌లైన్లు పెడుతున్నారు తప్పా అమలు చేయడం లేదని తెలిపారు. ఫ్యాక్టరీ మూతపడడంతో పనిలేకుండా రోడ్డున పడిన దాదాపు 750 మంది కార్మికులకు 2018 జనవరి 9లోపు ఒక నెల జీతం చెల్లించాలంటూ కంపెనీ ప్రతినిధికి మంత్రులు డెడ్‌లైన్ విధించారు. సంక్రాంతి పండగ దృష్టిలో ఉంచుకుని ఈ ఆదేశాలు కచ్చితంగా పాటించాలని మంత్రులు అన్నారు. బిల్ట్ పునరుద్ధరణపై జనవరి 10న సచివాలయంలో మంత్రులతో జరిగే సమావేశానికి బిల్ట్ కంపెనీ సీఈఓ స్వయంగా హాజరు కావాలని ఆదేశించారు. ఈ రెండింటిలో ఏదీ అమలు చేయకపోయినా తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బిల్ట్ యాజమాన్యం అడిగిన ప్రతీ డిమాండ్‌కి సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి గుర్తు చేశారు. అప్పుడు సానుకూలంగా స్పందించి... త్వరలో కంపెనీ పునరుద్ధరిస్తామని చెప్పి మూడేళ్లగా ఉలుకుపలుకు లేకుండా ఉండటాన్ని సీరియస్‌గా పరిగణిస్తున్నామని కడియం మండిపడ్డారు. రాయితీలు, ప్రోత్సాహకాలు ఇచ్చినా కంపెనీ యాజమాన్యం ఫ్యాక్టరీ ప్రారంభించకపోగా 32 నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం మంచిది కాదన్నారు. వీరి తీరు మారకపోతే చట్టపరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలు ఏకకాలంలో చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో కార్మిక శాఖ కమిషనర్ అహ్మద్ నదీమ్, జాయింట్ కమిషనర్ భాగ్యనాయక్, డిప్యూటీ కమిషనర్ రమేష్‌బాబు, బిల్ట్ ఇండస్ట్రీ డిప్యూటీ జనరల్ మేనేజర్ కేశవరెడ్డి పాల్గొన్నారు.

స్థానచలనం

▸మొదటిపేజీ తరువాయి

మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలుగా ఏర్పడింది. 15 రోజుల క్రితం వరంగల్ రూరల్ జిల్లా కలెక్టర్‌గా ఉన్న ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను కొమురం భీం జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. తాజాగా మహబూబాబాద్, జయశంకర్ జిల్లాల కలెక్టర్లను ఇతర పోస్టులకు బదిలీ చేయగా.. జనగామ కలెక్టర్ దేవసేనను మాత్రం పెద్దపెల్లి కలెక్టర్‌గా బదిలీ చేశారు. ఈ క్రమంలో మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించలేదు. మూడు చోట్ల ఇతర జిల్లాల కలెక్టర్లకు అదనపు బాధ్యతలు అప్పగించారు. జనగామ జిల్లా బాధ్యతలను యాదాద్రి జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాధ్యతలను మంచిర్యాల కలెక్టర్ కర్ణన్, మహబూబాబాద్ జిల్లా బాధ్యతలను ఖమ్మం కలెక్టర్ లోకేశ్ కుమార్‌కు అప్పగించారు. ఇప్పటికే వరంగల్ రూరల్ జిల్లా బాధ్యతలను వరంగల్ అర్బన్ కలెక్టర్ ఆమ్రపాలికి అప్పగించారు. దీంతో వరంగల్ అర్బన్‌ను మినహాయిస్తే మిగిలిన నాలుగు జిల్లాలకు ఇన్‌చార్జి కలెక్టర్లు బాధ్యులుగా ఉన్నారు.

కుదురుకునే లోపు

కొత్త జిల్లాలు ఏర్పాటైన తర్వాత అరకొర సౌకర్యాల మధ్య జిల్లా పాలనను గాడిలో పెట్టడంలో ముగ్గురు కలెక్టర్లు ఎంతగానో శ్రమించారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాల్లో మార్పులకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను క్రమపద్ధతిలో ముందుకు తీసుకుపోయే క్రమంలో ఒకేసారి ముగ్గురు కలెక్టర్లు బదిలీ అయ్యారు. దీనికి తోడు కొత్త కలెక్టర్లను నియమించకపోవడంతో అభివృద్ధి పనులు మందగించే అవకాశం ఉంది. మేడారం సమ్మక్క– సారలమ్మ మహాజాతర జనవరి 31 నుంచి జరగనుంది. నెల రోజుల వ్యవధి కూడా లేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కలెక్టర్ మురళి బదిలీ కావడం జాతర పనులపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

- జనగామ జిల్లా కలెక్టర్ ఆల్లమరాజు శ్రీదేవ సేన డైనమిక్ లేడీగా పేరు తెచ్చుకున్నారు. జిల్లా కేంద్రానికి సంబంధించి నూతన భవనాల స్థల సేకరణను సాధ్యమైనంత త్వరగా చేపట్టారు. ప్రొటోకాల్, బతుకమ్మ కుంట స్థలం విషయంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి, కలెక్టర్ శ్రీదేవ సేనకు మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేసుకునే వరకు వెళ్లింది. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఫిర్యాదు మేరకు స్పీకర్ శాసన సభాహక్కుల ఉల్లంఘన నోటీసులను శ్రీదేవసేనకు జారీ చేశారు. ఈ వివాదం కొనసాగుతుండగానే శ్రీదేవసేన పెద్దపల్లికి బదిలీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో పంపుహౌస్‌లు, బ్యారేజీలు పెద్దపల్లి జిల్లాలో ఉన్నాయి. వీటికి సంబంధించిన భూసేకరణకు సంబంధించి అప్పటి కలెక్టర్ అలుగు వర్షిణి పనితీరుపై సంతృప్తి చెందని ప్రభుత్వం ఆమెను బదిలీ చేసింది. తాజాగా రెవెన్యూ వ్యవహారాల్లో పట్టు ఉందని పేరు తెచ్చుకున్న శ్రీదేవసేనను పెద్దపల్లి జిల్లాకు కలెక్టర్‌గా నియమించారు.
- జిల్లాల పునర్విభజన అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా తొలి కలెక్టర్‌గా ఆకునూరి మురళి నియమితులయ్యారు. ఆదివాసీ గూడేలను స్వయంగా సందర్శించడం, అక్కడే బస చేయడం వంటి కార్యక్రమాలతో అనతి కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందారు. లబ్ధిదారులే భాగస్వాములుగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగు పరిచి స్వయంగా తన కూతురికి ములుగు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం చేయించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. వీటితో పాటే అనేక వివాదాలు కలెక్టర్ మురళిని చుట్టుముట్టాయి. పలు సందర్భాల్లో కలెక్టర్ మురళి చేసిన వ్యాఖ్యలు దుమారం లేపాయి. ఇటీవల గణపురం ఎంపీడీఓను సస్పెండ్ చేయడంతో జిల్లాలో ఉన్న ఎంపీడీఓలందరూ విధులు బహిష్కరించారు. దీనికి తోడు సీఎం కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు, కన్నెపల్లి పంపుహౌస్‌ల భూసేకరణ, నిర్మాణ పనుల పర్యవేక్షణ పట్ల కలెక్టర్ మురళి ఉదాసీనంగా వ్యవహరించడం ఆయనకు ప్రతిబంధకంగా మారింది. దీనిపై ఇటీవల జిల్లాలో పర్యటించిన సీఎం కేసీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.
- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా ప్రీతీమీనా ముక్కుసూటిగా వ్యవహరించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. మౌలిక సదుపాయాలు కల్పించారు. ఇందుకోసం ప్రత్యేక నిధులు ఉపయోగించారు. అదేవిధంగా బయ్యారంలో మోడల్ ప్రాథమిక ఆస్పత్రిగా మార్పు చేసి కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దారు. మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలకు రూపకల్పన చేశారు. జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో రెండు పార్కుల నిర్మాణాన్ని కలెక్టర్ చేపట్టారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో సత్సంబంధాలు కొనసాగించడంలో కలెక్టర్ మీనా విఫలమయ్యారు. దీని ప్రభావం అభివృద్ధి పనుల విషయంలో పడింది. ముఖ్యంగా కలెక్టర్ మీనా, మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ల మధ్య వివాదం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ విషయంపై కలెక్టర్‌కు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాల్సి వచ్చింది.

కొత్త జిల్లాలకు డైరెక్ట్ రిక్రూట్ ఎంపీడీఓలు

- మహబూబాబాద్ జిల్లాకు నలుగురు
- రూరల్ జిల్లాకు ఇద్దరు,భూపాలపల్లికి ఇద్దరు, జనగామకు ఒక్కరు

వరంగల్ రూరల్: వరంగల్ ఉమ్మడి జిల్లాకు 9 మంది ఎంపీడీఓలను డైరెక్ట్ రిక్రూట్ చేస్తూ రాష్ట్రం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మహబూబాబాద్‌కు నలుగురు ఎంపీడీఓలు, వరంగల్ రూరల్‌కు ఇద్దరు, జయశంకర్ భూపాలపల్లికి ఇద్దరు, జనగామ జిల్లాకు ఒక్కరిని కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆయా జిల్లాల వారీగా నియమితులైన ఎంపీడీఓల వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లాకు వేణుగోపాల్, ఎ.శ్రీనివాస్, సింగారపు కుమార్, జి.బాబును కేటాయించారు. మరిపెడ ఎంపీడీఓగా సింగారపు కుమార్‌ను నియమిస్తూ జెడ్పీ చైర్ పర్సన్ గద్దల పద్మ ఉత్తర్వులు జారీ చేశారు. మిగతా ముగ్గురికి పోస్టింగ్ ఇవ్వాల్సి ఉంది. వరంగల్ రూరల్ జిల్లా దుగ్గొండి ఎంపీడీఓగా జి.పల్లవికి, పర్వతగిరి ఎంపీడీఓగా సంతోష్‌కుమార్‌కు పోస్టింగ్ ఇచ్చారు. జనగామ జిల్లాలో శ్రీవాణికి పోస్టింగ్ ఇచ్చారు.

అమానుషం..

ఆస్తి కోసం కుటుంబ సభ్యులు అమానవీయంగా ప్రవర్తించారు. పైసల కోసం రక్త సంబంధాన్ని మరిచారు. వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేటలో కుమారులే కన్నతండ్రితోపాటు పినతల్లిని దారుణంగా హత్య చేయగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంకటాపురం మండలం పెద్దాపురంలో కష్టాల్లో చెల్లికి అండగా నిలవాల్సిన అన్నే ఆమెను అడవిలో సజీవ దహనం చేశాడు. మంగళవారం వెలుగు చూసిన ఈ ఘటనలు ఆయా ప్రాంతాల్లో విషాదం నింపాయి.

ఆస్తి కోసం ఘాతుకం

- రక్తసంబంధాన్ని మరిచి కిరాతకం
- కాజీపేటలో కుమారుల చేతిలో వృద్ధ దంపతుల దారుణ హత్య
- వెంకటాపురం మండలం పెద్దాపురంలో తోబుట్టువు చేతిలో చెల్లెలి సజీవ దహనం
- మృతురాలు తెలంగాణ జాగృతి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు



దహనం చేసిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎస్సై శ్రీకాంత్, గ్రామస్తులు (కింద కూర్చొని ఉన్న వ్యక్తి నిందితుడు ఎల్లయ్య)

కిరాతకంగా చంపి.. ఆపై దహనం చేసి..

వెంకటాపురం(ఎం):

చీపురు పుల్లల సేకరణకు వెళ్లిన ఓ మహిళ కానరాని లోకాలకు చేరింది. భూతగాదాల నేపథ్యంలో ప్రత్యర్థులు ఆమెపై దాడి చేసి, హత్యకు పాల్పడ్డారు. అనంతరం అడవిలోనే కాల్చి బూడిద చేశారు. ఈ సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంకటాపురం(ఎం) మండలంలోని పెద్దాపురంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

గ్రామస్తులు, విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. పెద్దాపురం గ్రామానికి చెందిన ఏదుల సారక్క (38)కు గతంలో వివాహం కాగా భర్తకు దూరంగా ఉంటోంది. ప్రస్తుతం తెలంగాణ జాగృతి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా పనిచేస్తోంది. రెండేళ్లుగా ఆమె అన్న ఎల్లయ్యతో భూమి విషయంలో వివాదం నెలకొంది. ఈ క్రమంలోనే ఆమె 2017, డిసెంబర్ 30న ఇదే గ్రామానికి చెందిన మచ్చల మల్లమ్మతో కలిసి చీపురు పుల్లలను సేకరించేందుకు ఎర్ర చెరువు సమీపంలోని అటవీ ప్రాంతంలోకి వెళ్లింది. తిరిగి ఇద్దరు కలిసి ఇంటికి తిరిగొస్తుండగా ఎర్రచెరువు సమీపంలో ఆమె అన్న ఎల్లయ్యతోపాటు అతడి కుమారుడు స్వామి అడ్డగించి సారక్కపై కర్రలతో దాడి చేశారు. మల్లమ్మను హెచ్చరించి వదిలేయడంతో భయంతో ఇంటికి చేరుకుంది. అనంతరం స్పృహ కోల్పోయిన సారక్కను వారు ఎడ్లబండ్లపై గట్టమ్మ అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి అక్కడ కట్టెలు పేర్చి సజీవ దహనం చేశారు.



ఏదుల సారక్క(ఫైల్)

శనివారం అదృశ్యమైన సారక్క కోసం ఆమె సోదరి లక్ష్మి ఆరా తీయగా మల్లమ్మ నుంచి సరైన సమాధానం రాలేదు. దీంతో సోమవారం వరకు వేచి చూసిన ఆమె మంగళవారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో వెంకటాపురం పోలీసులు రంగంలోకి దిగి గ్రామస్తుల సహకారంతో మల్లమ్మను, నిందితుడిగా భావిస్తున్న ఎల్లయ్యను అదుపులోకి తీసుకొని విచారించగా జరిగిన విషయం వెల్లడించినట్లు తెలిసింది. అనంతరం ఎర్రచెరువు మీదుగా సుమారు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న గట్టమ్మ అటవీ ప్రాంతంలోకి పోలీసులను తీసుకెళ్లి సారక్కను దహనం చేసిన స్థలాన్ని ఎల్లయ్య చూపించినట్లు గ్రామస్తులు తెలిపారు. తన కుమారుడితో కలిసి సారక్కను హత్య చేసినట్లు ఎల్లయ్య పోలీసుల విచారణలో వెల్లడించినట్లు తెలిసింది. ఈ విషయమై వెంకటాపురం ఎస్సై పోగుల శ్రీకాంత్‌ను వివరణ కోరగా సారక్క బంధువు లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేశామన్నారు. మంగళవారం విచారణ చేపట్టగా పెద్దాపురం అటవీ ప్రాంతంలో సారక్కను చంపి కాల్చివేసినట్లు ప్రాథమికంగా తెలిసిందన్నారు. అయితే నిందితుల వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉందన్నారు.

విషాదం మిగిల్చిన వేడుకలు

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి



వివరాలు సేకరిస్తున్న ఇన్‌స్పెక్టర్ సంతోష్

కాజీపేట అర్బన్: నూతన సంవత్సర వేడుకలు విషాదాన్ని మిగిల్చాయి. ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన కాజీపేట మండలంలోని కడిపికొండ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ జిల్లా తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారానికి చెందిన బానావత్ నందు–పద్మ దంపతులు పదిహేను సంవత్సరాల క్రితం కూలి పనుల నిమిత్తం కడిపికొండకు వలస వచ్చారు. వీరికి ఇద్దరు కుమారులు సంపత్, నరేష్ ఉన్నారు. పెద్ద కుమారుడు, సంపత్, నందు దంపతులు కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. చిన్న కుమారుడు నరేష్(18) కడిపికొండలోని ఓ బార్‌లో వెయిటర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసయ్యాడు. సోమవారం నూతన సంవత్సర వేడుకలను జరుపుకునేందుకు స్నేహితులు, బంధువులతో కలిసి ఇంటి నుంచి నరేష్ బయటకు వెళ్లాడు. కడిపికొండ, రాంపూర్‌లో మద్యం సేవించి సోమవారం రాత్రి కడిపికొండ శివారులోని శివాలయం వద్ద పడిపోయాడు. మంగళవారం తెల్లవారుజామున గ్రామానికి చెందిన వ్యక్తి మార్నింగ్ వాక్ వెళ్తున్న క్రమంలో నరేష్‌ను గమనించి 100కు డయల్‌చేసి పోలీసులకు సమాచారం అందించాడు.

సమాచారం అందుకున్న మడికొండ ఇన్‌స్పెక్టర్ సంతోష్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అధికంగా మద్యం సేవించి నరేష్ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి సోదరుడు సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు.

మాటు వేసి.. మట్టుబెట్టి

కాజీపేట: ఆస్తి కోసం కుటుంబ సభ్యులు అమానవీయంగా ప్రవర్తించారు. పైసల కోసం పేగు బంధాన్ని మరిచారు. చనిపోతే తలకొరివి పెట్టి పున్నామ నరకం నుంచి రక్షిస్తారనుకున్న కుమారులే కన్నతండ్రితోపాటు పినతల్లిని హత్య చేశారు. ఈ సంఘటన వరంగల్ నగరంలోని కాజీపేట పరిధిలోని సోమిడి శివారులో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. మృతుల బంధువుల కథనం ప్రకారం.. సోమిడి శివారులో నివాసముంటున్న సుంచు ఎల్లయ్య(72), ఎల్లమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. గతంలో ఎల్లయ్య రైల్వేలో ఉద్యోగం చేసి ఉద్యోగ విరమణ పొందాడు. 12 ఏళ్ల క్రితం భార్య ఎల్లమ్మ మృతి చెందడంతో హసన్‌పర్తికి చెందిన పూలమ్మ(60)ను రెండో వివాహం చేసుకున్నాడు. మొదటి భార్య కుమారులు ముగ్గురు తరచూ ఎల్లయ్యతో ఆస్తి, పింఛన్ డబ్బుల కోసం గొడవపడుతుడేవారు. దీంతో అతడు సోమిడి శివారులో వేరొక ఇల్లు నిర్మించుకుని నివాసముంటున్నాడు. ఈ క్రమంలోనే సోమిడిలో ఎకరం భూమిని ఎల్లయ్య ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారికి డెవలప్‌మెంట్ కోసం ఇచ్చాడు. భూమి అమ్మగా వచ్చిన డబ్బుల్లో ముగ్గురు కుమారులకు వాటా ఇవ్వడంతోపాటు తండ్రి వాటా తీసుకున్నాడు. పింఛన్ డబ్బులు తమకు ఇవ్వకపోవడమేగాక భూమి డబ్బుల్లో కూడా వాటా తీసుకోవడంతో కోపం పెంచుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున వృద్ధ దంపతుల ఇంటి ఆవరణలో మాటు వేసి, పూలమ్మ బయటికి రాగానే గొడ్డళ్లు, కత్తులతో దాడి చేసి హతమార్చారు. ఆ తర్వాత ఇంట్లో నిద్రిస్తున్న ఎల్లయ్యను హత్య చేశారు. ఉదయం పాలు పోయడం కోసం వచ్చిన మహిళ ఆరుబయట రక్తపు మడుగులో పడి ఉన్న పూలమ్మను చూడడంతో ఘటన వెలుగు చూసింది.



పూలమ్మ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసు అధికారులు



ఎల్లయ్య మృతదేహం

పథకం ప్రకారమే హత్య ?

మంగళవారం తెల్లవారుజామున ఇంటి ఆవరణలో ఉన్న బాత్రూమ్‌కు వెళ్లడానికి బయటకు వచ్చిన పూలమ్మపై నిందితులు ఒక్కసారిగా మారణాయుధాలతో దాడి చేసి హతమార్చినట్లు తెలుస్తోంది. ఆ తర్వాతే బెడ్‌రూంలో నిద్రిస్తున్న ఎల్లయ్యపై ఒక్కసారిగా దాడి చేసి కత్తులు, గొడ్డలితో నరికి చంపినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. ఎల్లయ్య మృతదేహంపై దాదాపు 30కిపైగా కత్తిపోట్లు జల్లెడ పట్టినట్లుగా ఉన్నాయని బంధువులు తెలిపారు.

హత్య అనంతరం శివాలయంలో పూజలు ?

వృద్ధ దంపతులను హత్య చేసిన తర్వాత ఓ నిందితుడు కాజీపేటలోని శివాలయానికి వెళ్లి పూజలు చేసి వచ్చినట్లు తెలిసింది. ఏమి తెలియనట్లుగానే మృతదేహాల ముందుకు వచ్చి బోరున విలపించారు. తీరా వారే నిందితులని పోలీసులు గుర్తించడంతో స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. నిందితుల ఇళ్లలో దుస్తులు పిండి ఉండడంతోపాటు దారి పొడవునా రక్తపు మరకలను అధికారులు గుర్తించారు. ఆస్తి కోసమే కుటుంబ సభ్యులు ఇద్దరిని హత్య చేశారని మృతురాలు పూలమ్మ తరపు బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు విచారణలో ఉందని, త్వరలోనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు తెలిపారు.



అనుమానితుల ఇళ్లలోకి వెళ్లిన జాగిలాలు

నిందితుల జాడ చూపిన డాగ్‌స్క్వాడ్

సమాచారం అందుకున్న డీసీపీ వెంకట్రామ్‌రెడ్డి, ఏసీపీ సత్యనారాయణ, సీఐ అజయ్ క్లూస్ టీంతోపాటు జాగిలాలతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. జాగిలాలు మృతదేహాలను వాసన చూశాక నేరుగా హతుడి కుమారుల ఇళ్లతోపాటు వ్యవసాయ బావి వద్దకు వెళ్లి ఆగిపోయాయి. పోలీసులు వెంటనే అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించినట్లు తెలిసింది.

బుధవారం | జనవరి | 3 | 2018 సాక్షి

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –	ఖాళీ లేవు
రూ.50 గదులు–	05 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు–	20 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ–	ఖాళీ లేవు
వసంతోత్సవం–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం–	ఖాళీ లేవు

బుదవారం ప్రత్యేక సేవ :
సహస్రకలశాభిషేకం

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్టం (రూ.)	కనిష్టం (రూ)
ఎంటీయూ1001 రకం	1550	1350
వ్యాపారస్థులు(పాతవి)	1238	1028
పల్లికాయ	4790	4300
కందులు	4016	4016
పెసర్లు	4890	4890
మినుములు	4220	4021
అలుచందలు(నల్లవి)	4949	4949
శనిగలు	4911	4911
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5030	4650
మిర్చి(క్వింటాల్)		
తేజ	8400	5000
తాలు	3000	1500

వీసీ చాంబర్‌ను ముట్టడించిన ఉద్యోగులు



వీసీతో వాగ్వాదానికి దిగిన ఉద్యోగ సంఘాల నాయకులు

కేయూ క్యాంపస్: కాకతీయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న బోధనేతర ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చి విస్మరించారని ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. మంగళవారం ఉద్యోగ సంఘాల బాధ్యులు వీసీ చాంబర్‌ను ముట్టడించి ఆందోళనకు చేపట్టారు. వీసీతో వాగ్వాదానికి దిగారు. కేయూఎన్జీఓ, క్లాస్‌ఫోర్త్ ఎంప్లాయీస్‌తో పాటు మరో ఆరు సంఘాల ఉద్యోగులు ఈ ఆందోళనలో పాల్గొన్నాయి.

క్లాస్‌ఫోర్త్ కేటగిరీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను అంతర్గతంగా నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని, దినసరివేతన ఉద్యోగులకు వేతనాలు పెంచాలని, లంప్సమ్ ఉద్యోగులను దినసరివేతన ఉద్యోగులుగా నియమించాలని, క్లాస్‌ఫోర్త్‌లోని దినసరివేతన ఉద్యోగుల్లో అర్హులైనవారిని ఎన్జీఓలుగా నియమించాలని డిమాండ్ చేశారు. క్లాస్ ఫోర్త్ ఎంప్లాయీస్ ఖాళీల భర్తీ చేపడతామని, దినసరి వేతన ఉద్యోగులకు కలెక్టర్ ఉత్తర్వులనుబట్టి వేతనాలు పెంచుతామని వీసీ హామీ ఇచ్చారు. ఉద్యోగుల నియామకాలు, ఇతర సమస్యలపై స్పష్టత రాకపోవడంతో ఆందోళనను కొనసాగించాలని ఉద్యోగ సంఘాల నాయకులు నిర్ణయించారు. నారాయణరావు, నర్సింహమూర్తి, చోక్కారావు, తిరుపతి, అశోక్‌బాబు, శ్రీనివాస్, రవి, సృజన, శివప్రసాద్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల శ్రమను గుర్తించిన సీఎం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

హన్మకొండ: విద్యుత్ ఉద్యోగుల శ్రమను సీఎం కేసీఆర్ గుర్తించి ఇంక్రిమెంట్ మంజూరు చేశారని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (టీఆర్‌వీకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కేవీ.జాన్సన్ అన్నారు. ప్రత్యేక ఇంక్రిమెంట్ ప్రకటించిన సందర్భంగా మంగళవారం నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ ఎస్‌ఈ కార్యాలయం వద్ద టీఆర్‌వీకేఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జాన్సన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కలలు కంటున్న బంగారు తెలంగాణ సాధనలో ప్రతి విద్యుత్ ఉద్యోగి కీలక భూమిక పోషించాలన్నారు. టీఆర్‌వీకేఎస్ అధ్యక్షుడు బండారి ప్రభాకర్, ప్రాంతీయ అధ్యక్షుడు గులాం రబ్బానీ, జగదీష్, హరిప్రసాద్, సతీష్, రంజిత్, సారంగం, మోహిసిన్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీ ప్రారంభం

లీగ్‌లో వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి జట్లు శుభారంభం



మార్చ్ ఫాస్ట్ నిర్వహిస్తున్న వరంగల్ జట్టు

ఖమ్మం స్పోర్ట్స్: రాష్ట్రస్థాయి సీనియర్ పురుషులు, మహిళల బాస్కెట్‌బాల్ పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరగనున్న ఈ పోటీలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఖమ్మం రూరల్ ఏసీపీ పి.నరేష్‌రెడ్డి, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్మాన్‌ఐజాక్ ప్రారంభించారు. కాగా వరంగల్ జట్టు నిజామాబాద్ జట్టుపై 71–46 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.

నేడు స్వచ్ఛ సర్వేక్షణ్ 5 కే రన్

వరంగల్ అర్బన్: స్వచ్ఛ సర్వేక్షణ్–2018 కార్యక్రమ నిర్వహణలో భాగంగా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించేందుకు బుధవారం 5 కే రన్‌ను నిర్వహించనున్నట్లు గ్రేటర్ అడిషనల్ కమిషనర్ నాగేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు ఎన్ఐటీ(ఆర్ఈసీ) నుంచి ప్రారంభమయ్యే రన్ హన్మకొండ పబ్లిక్ గార్డెన్ వరకు కే రన్ కొనసాగుతుందని పేర్కొన్నారు.

5 నుంచి జాతీయ సదస్సు

న్యూశాయంపేట: బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో ఐఈఈఈ, కంప్యూటర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 5, 6, 7 తేదీల్లో జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు సొసైటీ హైదరాబాద్ విభాగం చైర్మన్ పి.బాలప్రసాద్ తెలిపారు.

14న మహబూబియా డిగ్రీ కళాశాలలో ప్రవేశ పరీక్ష

న్యూశాయంపేట: వరంగల్ ఎల్లంబజార్‌లోని మహబూబియా పంజేతన్ డిగ్రీ కళాశాలలో ఈనెల 14న ఎంఎస్ రహమని–30 సొసైటీ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎంఏ.నయీం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి ఇంటర్‌తో పాటు ఐఐటీ, జేఈఈలో ఉచిత విద్యను అందించనున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 98490 12987 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

భవిష్యం

మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.



కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు, తమిళనాడు, కేరళల్లోని దక్షిణ తీర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయవ్య భారతం, తూర్పు రాష్ట్రాలు, ఢిల్లీలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగ మంచు ఆవరించి ఉంటుంది. వాయవ్య భారతంలో చలిగాలులు వేచే అవకాశం ఉంది.

వరంగల్ వాతావరణం

గరిష్టం కనిష్టం

30.1°/16.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	17.7	08.4
కోల్‌కతా	24.8	15.0
బెంగళూరు	29.0	17.8
ముంబై	28.7	14.1
చెన్నై	30.6	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
అనంతపురం	33.2/17.3	విజయవాడ	30.2/20.0
గుంటూరు	33.0/15.2	వరంగల్	30.1/16.0
కర్నూలు	32.5/18.7	ఆదిలాబాద్	30.1/07.4
మహబూబ్‌నగర్	32.3/18.0	ఏలూరు	29.8/20.9
కడప	32.2/18.0	రాజమండ్రి	29.8/20.9
ఒంగోలు	31.6/22.1	తాడేపల్లిగూడెం	29.8/20.9
నెల్లూరు	31.5/22.5	కాకినాడ	29.7/21.5
మెదక్	31.3/12.0	హైదరాబాద్	29.6/15.8
చిత్తూరు	31.2/18.4	రంగారెడ్డి	29.6/15.8
తిరుపతి	31.2/18.4	నల్లగొండ	29.4/15.0
ఖమ్మం	31.0/14.4	విశాఖపట్నం	29.0/21.4
నిజామాబాద్	30.9/14.8	శ్రీకాకుళం	27.0/17.5
కరీంనగర్	30.5/13.3	విజయనగరం	27.0/17.5

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3




హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర

హలో సాక్షి..
హన్మకొండ: 9705346426, కేయూక్యాంపస్ 9705346414, హన్మకొండ కల్చరల్: 7386884414, నయీంనగర్ 8519982656, హన్మకొండ అర్బన్ 9849450494, కాజీపేట :9705346409, కాజీపేట రూరల్ : 9705346422, కాజీపేట అర్బన్ :9550555808, న్యూశాయంపేట : 9912217668, హన్మకొండ చౌరస్తా/స్పోర్ట్స్ : 9949835990

సాక్షి వరంగల్ అర్బన్
మన వరంగల్ పశ్చిమ
బుధవారం | జనవరి | 3 | 2018



న్యూస్‌బాక్స్

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ

మడికొండ: మడికొండ గ్రామానికి చెందిన నల్ల రామన్న(74) అనే వ్యక్తి మంగళవారం మృతిచెందాడు. కాగా వారి కుటుంబసభ్యుల కోరిక మేరకు మడికొండ లయన్స్‌క్లబ్ సభ్యులు రిజినల్ ఐ ఆస్పత్రికి సమాచారం అందజేసి నేత్రాలను సేకరించారు. ఈసందర్భంగా లయన్స్‌క్లబ్ సభ్యుడు డాక్టర్ పులుపాటి దామోదర్‌రావు మాట్లాడుతూ నేత్రాల దానంతో ఇతరులకు చూపు ఇచ్చిన వారమవుతామని పేర్కొన్నారు. క్లబ్ సభ్యులు హరిప్రసాద్, దయాకర్‌రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వచ్ఛభారత్



పిచ్చి మొక్కలు తొలగిస్తున్న వలంటీర్లు

భీమారం: నగరంలోని 54వ డివిజన్ దేవన్నపేట, కోమటిపల్లి పాఠశాలల్లో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరంలో భాగంగా పింగిళి కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు వారం రోజులుగా పలుచోట్ల స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం పలు పాఠశాలల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలంగించారు. కాల్వలను శుభ్రం చేశారు. ప్రోగ్రాం ఆఫీసర్ జూలపల్లి గీత, గంగారపు రమేష్‌తోపాటు ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికల దృష్ట్యా పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

కాజీపేట అర్బన్: వరంగల్ అర్బన్ జిల్లాలోని 44వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎన్నికల దృష్ట్యా పలువురినిసుబేదారి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుబేదారి ఎస్సై దుర్గం మహేందర్ తెలిపిన ప్రకారం.. ఏఎస్సై మహేందర్‌రెడ్డి వడ్డేపల్లి చర్చి వద్ద తనిఖీలు చేపడుతుండగా అనుమానాస్పదంగా తారసడిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన బండా ప్రకాష్

హన్మకొండ: సీఎం కేసీఆర్‌ను టీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాష్ మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి బండా ప్రకాశ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి మరిన్ని పథకాలు తీసుకురానున్నట్లు చెప్పారు. త్వరలోనే హైదరాబాద్‌లో ముదిరాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు హామీ ఇచ్చారని బండా ప్రకాశ్ వివరించారు.



సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రకాష్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

రోడ్లపైనే వ్యాపారం

- రైతుబజారు ఎదురుగా మరో మార్కెట్
- అధిక ధరలకు విక్రయాలు
- రోడ్డుపై విక్రయాలతో ట్రాఫిక్
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బంది పడుతున్న కొనుగోలుదారులు

కాజీపేట: అసలే ఇరుకు రోడ్లు.. ఆపై అదే రహదారిపై వ్యాపారం. ఇదేమని ప్రశ్నించిన వారిపై వ్యాపారుల దాడులు.. ఇదీ పట్టణంలోని ఫాతిమానగర్ సమీపంలో రైతుబజార్ ఎదురుగా ఉన్న అనధికార రైతు బజార్ వద్ద పరిస్థితి. రోడ్డు వెడల్పుగా లేకపోవడంతో వాహనదారులు, బాటసారులు రాకపోకలకు ఒకవైపు ఇబ్బందులు పడుతుంటే.. అనధికార రైతు బజార్‌లో విక్రయించే ధరలతో వినియోగదారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు తరచూ జరిమానాలు విధిస్తున్నా వ్యాపారుల్లో ఎటువంటి మార్పు రావడంలేదు.



ఫాతిమానగర్ రోడ్డుపై కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు

అధిక ధరలకు విక్రయాలు..

అనధికార రైతు బజార్‌లో కూరగాయలను అధిక ధరలకు విక్రయించి కొనుగోలుదారుల జేబులు గుల్ల చేస్తున్నారు. ఈ జరిగే తంతు మార్కెట్ శాఖ అధికారులకు తెలిసినా చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అనధికార రైతు బజార్ నిర్వహిస్తున్న స్థలం తమ పరిధిలోకి రాదంటూ మునిసిపాలిటీపైకి నెట్టేస్తున్నారు. దీంతో వ్యాపారులు రైతుబజార్ ధరల కంటే రెట్టింపు ధరలకు విక్రయాలు సాగించి మరీ అమ్ముతున్నారు.

చర్యలేవి..

ఆక్రమణ స్థలంలో రోడ్డుపై ప్రజలకు ఇబ్బందులు సృష్టిస్తున్న వ్యాపారులపై మార్కెటింగ్ శాఖ, మున్సిపాలిటీ, పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవడంలేదు. గ్రీవెన్స్‌లో ఫిర్యాదు ఇచ్చిన రెండు రోజులపాటు హడావుడి చేస్తున్న అధికారులు అనంతరం మిన్నకుండిపోవడంతో పరిస్థితి అలానే ఉంటోంది.

నాడు కళకళ.. నేడు వెలవెల..

రోడ్లపై ఇష్టారీతిగా కూరగాయల అమ్మకాలు మొదలుకావడంతో రైతుబజార్‌లో అమ్మకాలు పడిపోయాయి. ఒకప్పుడు వంద స్టాల్స్‌తో నడిచిన రైతు బజార్ నేడు 15 స్టాల్స్‌కు పడిపోయి వెలవెలబోతోంది. నిర్వహణ ఖర్చులు కూడా రావడంలేదంటూ వ్యాపారులు ఆవేదనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

అధిక ధరలకు విక్రయాలు..



అనధికార రైతుబజార్‌లో అధిక ధరలు వసూలు చేస్తున్నారు. బస్సు, ఆటో దిగగానే రోడ్డుపై కూరగాయలు కనిపిస్తుండటంతో బజారుకు వెళ్లే ఓపిక లేక ఇక్కడే కొనుగోలు చేస్తున్నారు. ఎవరైనా ధరలపై అడిగితే వ్యాపారులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు.

– గాడివాన కళ, వినియోగదారురాలు

చర్యలు తీసుకోవాలి..



రైతుబజార్ ఎదురుగా మరో రైతు బజార్ నిర్వహించడం సరికాదు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎందుకు మిన్నకుండిపోతున్నారో తెలియదు. దీంతో తమకు గిరాకీలు లేక పూట గడవని పరిస్థితి.

– కర్రె కొంరయ్య, వ్యాపారి

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం..



రైతుబజార్‌కు సమీపంలో అమ్మకాలు సాగించొద్దని వ్యాపారులను అనేక సార్లు హెచ్చరించాం. అయినా స్పందించడం లేదు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వారు కూడా పట్టించుకోవడంలేదు.

– ఆదర్శిణి, ఫాతిమానగర్

డాక్టర్ విశ్వనాథ్‌రావుకు నివాళి

హసన్‌పర్తి: కిట్స్ కళాశాల గవర్నింగ్ బాడీమెంబర్, ఏకశిల ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యుడు డాక్టర్ విశ్వనాథ్‌రావుకు నివాళులర్పించారు. ఈసందర్భంగా కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం శ్రద్ధాంజలి ఘటించారు. ఏకశిల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు గంగారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మూర్తిరాజు, కె.మోహన్‌రావు, కళాశాల సెక్రటరీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు, కోశాధికారి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సాయిరెడ్డి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ మనోహర్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

న్యూశాయంపేట: ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ వొడితెల విశ్వనాథరావు మృతికి తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ రాష్ట్రశాఖ నేతలు నివాళులర్పించారు. అధ్యక్షుడు గంగు భానుమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచంపల్లి రమణారావు, రాష్ట్ర మహిళా కన్వీనర్ జి.శైలజారావు, కో–కన్వీనర్ మంజులత, లక్ష్మీనర్సింహారావు, కేవైఎల్‌ఎన్.రావు నివాళులర్పించారు.

ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీకి ప్రభుత్వ అండ

కేయూ క్యాంపస్: రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి ప్రభుత్వం అండగా ఉంటోందని తెలంగాణ విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ తిరునహరిశేషు అన్నారు. హన్మకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పవన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శేషు మాట్లాడారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ఇప్పటికే తల్లిదండ్రుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని విమర్శించారు. ఫీజులను నియంత్రించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో టీవీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాకాంత్, ప్రశాంత్, శ్రీకాంత్, ఉమేష్, శ్రీధర్, డేనియల్, రాజు, సతీష్, ధీరజ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తిరునహరిశేషు

బీజేపీకి అవకాశమివ్వాలి

పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ టి.రాజేశ్వర్‌రావు

హన్మకొండ: 44వ డివిజన్ ఉప ఎన్నికలో బీజేపీకి అవకాశమివ్వాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ టి.రాజేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం హన్మకొండలోని హనుమాన్ నగర్‌లో డాక్టర్ టి.రాజేశ్వర్‌రావు, పార్టీ జిల్లా ఇన్‌చార్జి మీసాల చంద్రయ్య, పోచమ్మకుంటలో బీజేపీ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, అభ్యర్థి కొలను సంతోష్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టి.రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ స్థానిక సమస్యలపై అవగాహన ఉండి, వాటిని పరిష్కరించే సత్తా ఉన్న సంతోష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. చందుపట్ల కీర్తిరెడ్డి, దిలీప్‌నాయక్, రావుల కిషన్, శేష గిరిరావు, గంధ్రతి యాదగిరి, బింగి శ్రీనివాస్, గై సారంగపాణి, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

మొక్కల పెంపకాన్ని ప్రారంభించాలి

కమలాపూర్: అటవీ శాఖ ఆధ్వర్యంలో నెలకొల్పిన వన నర్సరీల్లో త్వరితగతిన మొక్కల పెంపకం ప్రారంభించాలని అటవీ శాఖ కన్జర్వేటర్ అక్బర్ సూచించారు. మండలంలోని ఉప్పల్‌లో నెలకొల్పిన వన నర్సరీని మంగళవారం ఆయన పరిశీలించారు. జూన్‌లో మొక్కలు పంపిణీ చేసేందుకు వీలుగా నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. డీఎఫ్‌ఓ అర్చన, ఎఫ్ఆర్‌ఓ మయూరి, ఎఫ్ఎస్‌ఓ బావుసింగ్, బీట్ ఆఫీసర్ వెంకన్న పాల్గొన్నారు.



వన నర్సరీని పరిశీలిస్తున్న అక్బర్

సీపీ బాట కమాండర్ లొంగుబాటు



వివరాలు వెల్లడిస్తున్న మానుకోట ఎస్పీ కోటిరెడ్డి, (సర్కిల్‌లో) లొంగిపోయిన ఎండీ.రషీద్

- అందులో మిగిలింది ఒక్కరే
- వివరాలు వెల్లడించిన ఎస్పీ కోటిరెడ్డి

మహబూబాబాద్ రూరల్: సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి బాట దళం 19 మంది సభ్యులతో ఏర్పాటు కాగా ప్రస్తుతం మోకాళ్ల సమ్మయ్య అలియాస్ నూతన్ ఒక్కడే మిగిలాడని మహబూబాబాద్ ఎస్పీ ఎన్.కోటిరెడ్డి తెలిపారు. మహబూబాబాద్ మండలం గడ్డిగూడెంకు చెందిన సీపీ బాట దళ నాయకుడు ఎండీ.రషీద్ అలియాస్ వేణు మంగళవారం జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయాడు. ఈ సందర్భంగా మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ విలేకరులకు రషీద్ లొంగుబాటును చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టేకులపల్లి వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో 9 మంది చనిపోయారని, షేర్ మధును పట్టుకున్నామని, మిగతా వారు భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పట్టుబడ్డారని, ఎండీ రషీద్ లొంగిపోయాడని తెలిపారు. రషీద్ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్దచంద్రన్న వర్గం సాయుధ దళంలో మూడేళ్లు పనిచేశారన్నారు. 2014లో పార్టీ ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లాలో దళాన్ని పంపి కార్యకలాపాలు నిర్వహించాలని చెప్పగా అతడు ఒక టాటా మ్యాజిక్ ఆటోలో 9 మంది సాయుధులతో వెళ్తుండగా పశ్చిమగోదావరి జిల్లాలోని బుట్టాయిగూడెం వద్ద పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. దీంతో రషీద్ 3 నెలలు జైలులో ఉండి విడుదలై ఆటో నడుపుకుంటూ ఇంటి వద్దే ఉంటున్నాడని, గత ఏడాది జూలైలో ఏర్పాటైన చంద్ర పుల్లారెడ్డి బాట దళంలో మహబూబాబాద్ ఏరియా కమాండర్‌గా పనిచేశాడు. టేకులపల్లి మండలంలోని మేళ్ల మడుగు అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ అనంతరం ఎండీ రషీద్ అలియాస్ వేణు తన వద్ద ఉన్న తుపాకీ, రౌండ్లను మోకాళ్ల సమ్మయ్యకు అప్పగించి జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయాడు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రావుల గిరిధర్, డీఎస్పీ ఆంగోత్ నరేష్‌కుమార్, టౌన్ సీఐ జబ్బార్ పాల్గొన్నారు.

నేటి నుంచి టీ-20 క్రికెట్ ట్రోఫీ

- వారం రోజుల పాటు సందడి
- నాలుగు మైదానాల్లో పోటీలు

హసన్‌పర్తి: సౌత్ ఇండియా ఇంజినీరింగ్ కాలేజేస్ టీ–20 ఎస్సార్ చాంపియన్ క్రికెట్ పోటీలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పోటీలు ఈనెల 3 నుంచి 9 వరకు వారం రోజుల పాటు కొనసాగుతాయి. ఈ పోటీలకు సౌత్ ఇండియా(ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పుదిచ్చేరి, తెలంగాణ, ఒరిస్సా) నుంచి 46 జట్లు పాల్గొననున్నాయి. పోటీల కోసం నాలుగు మైదానాలు సిద్ధం చేశారు. వరంగల్ ఎస్సార్ కళాశాల ప్రాంగణంలో మూడు మైదానాలు, ఎస్సార్ ఐటీ, హైదరాబాద్‌లో మరొక గ్రౌండ్‌లో పోటీలు నిర్వహించునన్నారు.

హెచ్‌సీఏ అంపైర్లు...

హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ అంపైర్లు ఈ పోటీలకు వ్యవహరించనున్నారు. క్రీడాకారులు, అంపైర్లకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహేష్, టోర్నీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు.

హాజరు కానున్న వివేక్..

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రభుత్వ సలహాదారుడు గడ్డం వివేక్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపాల్ మహేష్ తెలిపారు. ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతోందని తెలిపారు.

ఎన్‌ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళన

బంద్‌లో పాల్గొన్న ప్రైవేట్ వైద్యులు



ఎంజీఎం జంక్షన్ వద్ద ఆందోళన చేస్తున్న ఐఎంఏ ప్రతినిధులు

ఎంజీఎం: మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో జాతీయ మెడికల్ కౌన్సిల్ బిల్లును లోక్‌సభలో అమోదించనున్న నేపథ్యంలో బిల్లును వ్యతిరేకిస్తూ ఐఎంఏ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం వరంగల్ ఐఎంఏ బ్రాంచి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ప్రైవేట్ వైద్యులు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓపీ సేవలను నిలిపివేసి ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు కాకతీయ మెడికల్ కళాశాల నుంచి ఎంజీఎం జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంజీఎం ఆస్పత్రి ఎదుట చేపట్టిన ఆందోళనలో ఐఎంఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సుదీప్, సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్‌ఎంసీ బిల్లు వల్ల ప్రైవేట్ మెడికల్ కళాశాల యాజమాన్యం యూజీ, పీజీ సీట్లలో వారి ఇష్టానుసారం ఫీజులు నిర్ణయించుకోవడమే కాకుండా 60 శాతం సీట్లను ప్రైవేట్ యాజమాన్యమే నింపుకోవడం జరుగుతుందన్నారు. ఈ బిల్లు వల్ల కేవలం ఐదు రాష్ట్రాల ప్రతినిధులను మాత్రమే నియమించడం వల్ల మిగిలిన రాష్ట్రాల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతుందన్నారు. వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎంఏ కోశాధికారి లక్ష్మీనారాయణ, విజయ్‌చందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ప్రమీళ, సంధ్యారాణి, తాళ్ళ రవి, అశోక్‌రెడ్డి, చంద్రబాను, సుధాకర్‌రెడ్డి, అన్వర్‌మీయా, బందెల మోహన్‌రావు, ఆనంద్‌బోక్రె, సుదీర్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DISTANCE EDUCATION

■ **Acharya Nagarjuna University** Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Com., M.Sc, M.S.W, MCA, MBA, JMC, IT, BLISc, MLISc., 9030577221, 9392919190 [M-20]

Real Estate

కుడా లేఅవుట్ ప్లాట్లకై

■ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి చేసిన, కుడా ఆమోదించిన లేఅవుట్ ప్లాట్లకై సంప్రదించండి. సెల్: 9032111600. [W-680950]

PLOT FOR SALE

■ గ్రేటర్ WGL మున్సిపాల్ పరిధిలో కుడా అప్రువుడ్ లేఅవుట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్ రోడ్ ఆనుకొని అన్ని అభివృద్ధిలతో రెసిడెన్షియల్ ప్లాట్లు & బ్యాంక్ లోన్ సౌకర్యం, Shekar Reddy. 8106968963 [W-688311]

■ గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి KUDA అప్రూవ్ లేఅవుట్ మడికొండ NH-168 రింగ్‌రోడ్‌ను ఆనుకొని DPS, HPS, IT పార్క్‌కు అతి సమీపంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందిన రెసిడెట్షియల్ ప్లాట్లు అమ్మకం. బ్యాంక్‌లోన్. M.R.Lingam- 9346387248. [W-688310]

WANTED LANDS

■ స్థలములు కావలెను. Wanted Lands సంప్రదించండి।। సెల్: 7060155247, 8449459755. [G-607]

Services

సెప్టిక్‌ట్యాంక్ క్లీనర్

■ సెప్టిక్‌ట్యాంక్ క్లీనర్: నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont: 9849145043, 9866584455. [W-688270]

COLLEGE FOR SALE

■ **Sale for Vocational** Junior College & Wanted Staff for BPT and B.Sc Nursing (Male/ Female) Cont: 9177631014, 7396326628. [W-688266]

GOLD FINANCE

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

HEALTH CARE

SKIN & SEX SPECIALIST

■ అన్నిరకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర: డా।।ఎల్.కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA). S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీకాలనీ, హన్మకొండ. 9394337099. [W-680975]

Wanted

■ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాల్లో గవర్నమెంట్ ప్రాజెక్ట్ వర్క్ చేయుటకై యువతీ యువకులు కావలెను. సెల్: 7660998282 [W-680994]

■ **ISO 1400I: 2015 సర్టిఫైడ్ గల రియల్** ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. వివరాలకు సంప్ర: 9492072491. [W-688269]

■ **హన్మకొండ, వరంగల్, కాజీపేట** ఏరియాల్లో పని చేయుటకు రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, ఆఫీస్ బాయ్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సెక్యూరిటీ గార్డ్స్ (స్త్రీ/పు) కావలెను. 9121032390. [W-688308]

■ **Lab Technicians Exp.** Nurses GNM/ B.Sc(N) and X-Ray Technicians Cont: Guardian Hospital, Opp: L.B. College, Mulugu "X" Road, Warangal [WA-306]

■ **రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం,** Hydలలో పనిచేయుటకు సూ।।వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ।।వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ।।వైజర్స్, ఇన్‌ఛార్జెస్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,500 OTతో 18,000/- బోనస్ 2 వేలు రూం+బో।।ఫ్రీ. ఫోన్ : 99894 05910 / 77996 87165. [V- 304]

■ **ప్లాస్టిక్ వస్తువులు** తయారు చేయుటకు కావలెను. నెలకు అధిక సంపాదన. 5సం।। అగ్రిమెంటు. R.J.ఎంటర్‌ప్రైజస్. సెల్: 82978 57528. [R-1302]

■ **Wanted Marketing Executives. Qly:** SSC & Above, Age: 19Yrs, Above, G: M/F, Sal: Rs.20K+ incentive + Commission. Ph: 8341395703, 9703679201. [HA-920]

■ **కంప్యూటర్ టైపింగ్‌వర్క్M.S.Wordలో** టైప్ చేయాలి.నెలకు అత్యధిక సంపాదన మీ వద్ద కంప్యూటర్ ఉంటేచాలు. mncbpocompany @gmail.com. ఫోన్: 9133819652. [H-695195]

■ అర్జెంటుగా సెక్యూరిటీగార్డ్స్ కావలెను. కొంపల్లి మరియు సిటీ ఏరియాలలో పని చేయుటకు 12 గం।।లు డ్యూటీ రూం+ భోజన సౌకర్యం. Ph: 9000705361, 8019373043. [H-694890]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7330007407. [H-695925]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై చైతన్యం కల్పించాలి

- స్వచ్ఛ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి
- కలెక్టర్ అమ్రపాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అమ్రపాలి

కేయూ క్యాంపస్: గ్రేటర్ వరంగల్ పట్టణాన్ని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మంచి ర్యాంకు సాధించేవిధంగా పట్టణాభివృద్ధిపై ప్రజలకు చైతన్యం కల్పించాలని వరంగల్ అర్బన్ కలెక్టర్ అమ్రపాలి అన్నారు. మంగళవారం కేయూలోని సేనేట్‌హాల్‌లో గ్రేటర్ వరంగల్ పరిధిలోని హైస్కూళ్ల, పీఎస్‌ల హెడ్మాస్టర్లకు, కేయూలోని ఇంజనీరింగ్ కళాశాల వలంటీర్లతో స్వచ్ఛ సర్వేక్షణ్–2018పై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ అమ్రపాలి మాట్లాడుతూ.. వరంగల్ నగరం గతంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 28వ ర్యాంకు సాధించిందని, ఈ ఏడాది మరింత అత్యుత్తమ ర్యాంకు సాధించాలనే కృతనిశ్చయంతో ముందుకెళ్తున్నామని అన్నారు. అందుకు పాఠశాలల హెచ్‌ఎంలు తమ పాఠశాలల్లోని విద్యార్థులకు అవగాహన కల్పించి వారి తల్లిదండ్రులకు తెలియజేసేలా కృషిచేయాలని ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు కూడా సహకరించాలని సూచించారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 443 పాఠశాలల్లో ఇప్పటివరకు 264 పాఠశాలల్లో స్వచ్ఛ కమిటీలు కూడా ఏర్పాటుచేశారన్నారు. అలాగే మిగితా పాఠశాలల్లోనూ కమిటీలను ఏర్పాటుచేయాలని సూచించారు. బహిరంగ ప్రదేశంలో మల మూత్ర విసర్జన చేయకుండా నగరంలోని పబ్లిక్ టాయిలెట్స్‌ను వినియోగించుకోవాలని సూచించారు. మహానగరంలోని ఇళ్ల యజమానులు, హోటళ్లు, వ్యాపార సుముదాయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఇతర ఫంక్షన్‌హాళ్ల యజమానులు బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంతేకాకుండా నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వినియోగించకూడదని హెచ్చరించారు. పలు రకాల వ్యర్థాలను రీసైక్లింగ్ చేసేలా కూడా పలు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటికే అమ్మవారిపేటలో మానవ వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంట్ ను కూడా ఏర్పాటుచేశామన్నారు.

పారిశుద్ధ్య సమస్యలు తెలియజేసేందుకు టోల్ ఫ్రీ..

మహానగర పాలక సంస్థ సేవల కోసం స్వచ్ఛత యాప్‌ను గూగుల్ ప్లేనుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని కలెక్టర్ అమ్రపాలి సూచిచారు. అదే విధంగా నగరంలోని పారిశుధ్య సమస్యల గురించి 1969 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంపై భారత ప్రభుత్వం నుంచి సంబంధీకులు ప్రజలకు ఫోన్లు చేసి స్వచ్ఛతపై పలు ప్రశ్నలు అడుగుతారని ఎలాఉంది మీనగరం అని అడిగితే వెరీగుడ్ అని కానీ గుడ్ అని కానీ చెప్పాలని కోరారు. ప్రస్తుత సర్వే ప్రకారం వరంగల్ 39వ ర్యాంకులో ఉందని, నగరంలోని స్మార్ట్ ఫోన్ కలిగిన ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సర్వేక్షణ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే కొన్ని పాయింట్లు వస్తాయన్నారు.

సిటిజన్ బడ్డీ యాప్‌తో మొబైల్ నుంచే..

ప్రజలు తమ తమ ప్రాంతాల్లో ఉన్న పారిశుద్ధ్య సమస్యలను తమ మొబైల్ ఫోన్ నుంచే పంపేందుకు వరంగల్ సిటిజన్ బడ్డీ యాప్‌ను రూపొందించారని కలెక్టర్ సూచించారు. ఈసందర్భంగా పలువురు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ అక్కడే సంబంధిత సిబ్బందితో మాట్లాడారు. సమావేశంలో నగర అడిషనల్ కమిషనర్ నాగేశ్వర్ రావు, నగర మునిసిపల్ హెల్త్ అధికారి రాజిరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి నారాయణరెడ్డి, కేయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.జ్యోతి, సమాచార పౌరసంబంధాల శాఖ ఉపసంచాలకులు డీఎస్.జగన్, హన్మకొండ ఎంఈఓ వీరభద్రనాయక్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మేఘనరావు, పలు పాఠశాలల హెడ్మాస్టర్లు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

బాత్‌రూంకని వెళ్లి..

కుప్పకూలిపోయిన రైలు ప్రయాణికుడు



కృష్ణారెడ్డి మృతదేహం

రైల్వేగేట్: సింహపురి ఎక్స్‌ప్రెస్‌లో అనారోగ్యంతో ఓ ప్రయాణికుడు మృతిచెందాడు. ఈ ఘటన మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వరంగల్ జీఆర్‌పీ సీఐ వెంకటరత్నం తెలిపిన ప్రకారం.. గుంటూరు జిల్లా బాపట్లకు చెందిన వ్యవసాయ కూలీ కోటా కృష్ణారెడ్డి (62) సింహపురి ఎక్స్‌ప్రెస్‌లో సికింద్రాబాద్‌కు వెళ్తున్నాడు. ఈక్రమంలో తెల్లవారుజామున 3.30 గంటలకు బాత్‌రూంకని వెళ్లి అక్కడే కుప్పకూలిపోయాడు. ఈ విషయాన్ని తోటి ప్రయాణికులు రైల్వే అధికారులకు అందించారు. రైలు వరంగల్ స్టేషన్‌కు రాగానే మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఎంజీఎం మార్చురీకి తరలించినట్లు సీఐ తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులున్నారు. ఈ కేసును ఏఎస్సై పరశురాములు దర్యాప్తు చేస్తున్నాడు.

రైల్వే ముచ్చట్లు

మంచు కారణంగా పలు రైళ్ల ఆలస్యం

రైల్వేగేట్: ఢిల్లీ నుంచి వరంగల్ వైపునకు వచ్చే పలు రైళ్లు మంచు కారణంగా ఆలస్యంగా నడుస్తున్నాయి. తమిళనాడు ఎక్స్‌ప్రెస్ 12 గంటలు ఆలస్యంగా నడవగా, జీటీ 10 గంటలు, డెహ్రాడూన్ 9 గంటలు, కేరళ 6 గంటలు, ఏపీ 6 గంటల పాటు ఆలస్యంగా నడుస్తున్నట్లు సంబంధిత అధికారులు చెప్పారు. దీంతో అయ్యప్పస్వాములు, ప్రయాణికులు గంటల తరబడి రైళ్ల రాక కోసం స్టేషన్‌లో నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఎలా చేద్దాం..

- పంచాయతీ ఎన్నికలపై కసరత్తు
- జిల్లాకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాక
- నేటి నుంచి మూడు రోజులపాటు పర్యటన
- ఐదు జిల్లాల కలెక్టర్లతో సమీక్ష

సాక్షి ప్రతినిధి, వరంగల్: గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రంగం సిద్ధమవుతోంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం బాధ్యులు క్షేత్రస్థాయిలో పరిస్థితులు బేరీజు వేసేందుకు జిల్లాలో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి మూడు రోజులపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించనున్నారు. బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు వరంగల్‌కు చేరుకోనున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అందుబాటులో ఉన్న అధికారులతో ఆయన సమావేశం కానున్నారు. అనంతరం వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లు, పోలీసులు, పంచాయితీ రాజ్ అధికారులతో వరుస సమావేశాలను నిర్వహించనున్నారు. జిల్లాల పునర్విభజనకు ముందు వరంగల్ జిల్లా పరిధిలో 960 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇందులో మంగపేట మండలంలో ఉన్న 18 గ్రామపంచాయతీలు మినహా మిగిలిన పంచాయతీలకు 2013 జూలై 24న ఎన్నికలు జరిగాయి. ఇందులో గెలుపొందిన అభ్యర్థులు ఆగస్టు ఒకటిన ప్రమాణస్వీకారం చేశారు. వీరి పదవీ కాలం 2018 జూలైతో ముగియనుంది. గతంలో ఆంధ్రప్రదేశ్ విభజనకు ముందు గ్రామ పంచాయతీల్లో పాలక మండలి లేకపోయినా.. ప్రత్యేక అధికారుల పాలనలో ఏడాదిన్నర పాటు పరిపాలన సాగించారు. దీంతో పంచాయతీ రాజ్ చట్టాన్ని నీరుగారుస్తున్నారనే విమర్శలు వచ్చాయి. రానున్న నాలుగైదు నెలల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు, ప్రభుత్వ వనరుల వివరాలపై కచ్చితమైన సమాచారం సేకరిస్తోంది. మరోవైపు తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఐదు వందల జనాభా దాటిన గ్రామాలను రాష్ట్ర వ్యాప్తంగా గుర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో సుమారు 304 తండాలు.. గ్రామపంచాయతీ హోదా పొందేందుకు అర్హత ఉన్నాయని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. ఆ తర్వాత వీటిని పంచాయతీలుగా అధికారికంగా గుర్తించడంపై ప్రభుత్వం తరపు నుంచి ఎటువంటి కదలిక లేదు.

విశ్వనాథరావు కుటుంబ సభ్యులకు పరామర్శ



విశ్వనాథరావు స్వగృహంలో ఏర్పాట్లపై చర్చిస్తున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌బాబు

కాజీపేట: డాక్టర్ విశ్వనాథరావు మృతితో కాజీపేట పట్టణంలోని ఆయన స్వగృహం కుటుంబ సభ్యులను పలువురు వీఐపీలు, నాయకులు ఓదార్చారు. కొద్దికాలంగా కేన్సర్‌తో బాధపడుతూ అమెరికాలో కూతురి వద్ద విశ్వనాథరావు సోమవారం మృతిచెందిన విషయం విధితమే. అమెరికాలో ప్రభుత్వ లంఛనాలు పూర్తి చేసుకుని డాక్టర్ మృతదేహం కాజీపేటకు రావడానికి మరో రెండు, మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉందని బంధు వర్గాలు చెబుతున్నాయి. విశ్వనాథరావు ఏకైక కుమారుడు డాక్టర్ పవన్‌ను బంధు, మిత్రులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఓదార్చి వెళ్తున్నారు. సోదరుడు విశ్వనాథరావు మరణ సమాచారాన్ని అందుకున్న రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌బాబు సోమవారం రాత్రే కాజీపేటకు చేరుకుని అంత్యక్రియలకు కావాల్సిన ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. మంగళవారం పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, నగర మాజీ మేయర్లు డాక్టర్ టి.రాజేశ్వర్ రావు, ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, వైఎస్సార్ సీపీ గ్రేటర్ అధ్యక్షుడు కాయిత రాజ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముజాఫరోద్దీన్‌ఖాన్, స్థానిక కార్పొరేటర్ జక్కుల రమ, రావుల సదానందం, రామలింగం, రవి పరామర్శించారు. ఇదిలా ఉండగా డాక్టర్ విశ్వనాథరావు ఆత్మకు శాంతి చేకూరాలని శ్వేతార్కమూలగణపతి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఐనవోలు వెంకటేశ్వర్లుశర్మ, అనంతమల్లయ్య సిద్ధాంతి పండితులు ఆకాంక్షించారు.

మేడారం జాతరకు రాహుల్‌గాంధీని తీసుకురావాలి

వరంగల్: ఆసియాలోనే పెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీని ఆహ్వానించాలని రాష్ట్ర పార్టీ వ్యవహరాల ఇన్‌చార్జి కుంతియా, పీసీసీ నేతలను డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి కోరారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంగళవారం జరిగిన ఎగ్జిక్యూటివ్ కమిటీలో వారు పాల్గొన్నారు. జిల్లాలో పార్టీ పరిస్థితిని, బూత్ కమిటీల ఏర్పాటును వారు పీసీసీ నేతలకు వివరించారు. పీసీసీ నేతలతో పాటు పలువురు మాజీ మంత్రులు పాల్గొన్నారు.

ఎన్నికల షెడ్యూల్ విడుదల

- 26న ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్ అసోసియేషన్ ఎన్నికలు
- అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు, అభ్యర్థి ప్రకటన

ఖిలా వరంగల్: వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ నూతన కమిటీ నియామకానికి ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ అసోసియేషన్‌లో సుమారు 530 మంది సభ్యత్వం గల సభ్యులు ఉన్నారు. అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారితోపాటు 45 మందితో కూడిన నూతన కార్యవర్గం ఏర్పడనుంది. ప్రధానంగా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారికి మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. ఈమేరకు మంగళవారం శివనగర్ అసోసియేషన్ భవనంలో ఎన్నికల నిర్వహణాధికారి పోలం సత్యనారాయణ ఎన్నికల షెడ్యూల్ వివరాలను వెలడించారు. జనవరి 11వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 12న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన, 13న ఉదయం 10 నుంచి 1 వరకు నామినేషన్ల ఉపసంహారణ , తదుపరి బరిలో ఉన్న అభ్యర్థుల జాబితాను వెల్లడిస్తారు. 14వ తేదీ నుంచి 25వ తేదీ సాయంత్రం వరకు అభ్యర్థులు ప్రచారం నిర్వహించుకోవచ్చు. 26వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించనున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి నామినేషన్ పత్రంతోపాటు రూ.5వేలు అసోయేషన్ ఖాతాకు డిపాజిట్ చేయాలి. నామినేషన్ ఉపసంహరించుకుంటే తిరిగి రూ.5 వేలు సభ్యుడికి చెల్లించనున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మడికొండ: ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒక వ్యక్తి మృతిచెందిన ఘటన మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. రాజస్తాన్‌కు చెందిన లారీ డ్రైవర్ రైస్ బాబా(36) డిసెంబర్ 31వ తేదీన హైదరాబాద్–మంచిర్యాలకు వెళ్తుండగా లారీ కడిపికొండ బ్రిడ్జిపై నిలిచిపోయింది. దీంతో లారీ దిగి కింద పడుకొని రిపేర్ చేస్తుండగా ఒక్కసారి లారీ ముందుకు కదిలి డ్రైవర్ మీద నుంచి వెళ్లడంతో కాలు, చేయి విరిపోయింది. చికిత్స నిమిత్తం బాబాను ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. జనవరి 1వ తేదీన మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించగా సోమవారం అర్థరాత్రి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి తమ్ముడు యాకూబ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ కృష్ణారావు తెలిపారు.



ఉన్నదంటే ఉన్నది..!

ఎంజీఎంలో నామమాత్రంగా ఫిజియోథెరపీ

- విభాగంలో సంవత్సరాలుగా చేపట్టని నియామకాలు
- కాంట్రాక్టు ఫిజియోథెరపిస్టులతో అందని మెరుగైన వైద్యం
- తుప్పుపడుతున్న లక్షల రూపాయల పరికరాలు


అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది ఎంజీఎం ఆస్పత్రిలోని పలు విభాగాల పరిస్థితి. కొన్ని విభాగాల్లో వైద్యులుంటే పరికరాలు ఉండవు. పరికరాలు ఉన్న విభాగంలో వైద్యులుండరు. ఈ పరిస్థితుల్లో రోగులకు పూర్తిస్థాయి వైద్య సేవలందడం లేదు. దీంతో కొంతమంది ప్రైవేట్ ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో మరికొంత మంది నామమాత్రపు వైద్య సేవలతోనే సరిపెట్టుకుంటున్నారు.

ఎంజీఎం:

ఎంజీఎం ఆస్పత్రిలోని ఫిజియోథెరపీ విభాగానికి ప్రభుత్వం 10 ఫిజియోథెరపిస్టు పోస్టులను మంజూరు చేసింది. కానీ, ఈ విభాగం ప్రారంభమైనప్పటి నుంచి ఒక రెగ్యులర్ ఫిజియోథెరపిస్టుతోపాటు మరో ఔట్‌సోర్సింగ్ ఫిజియోథెరపిస్టు మాత్రమే పనిచేస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఈ ఇద్దరు సిబ్బందే విభాగాన్ని నెట్టుకొస్తున్నారు. కాగా, రెగ్యులర్ ఫిజియోథెరసిస్టు సైతం నాలుగేళ్ల క్రితం ఉద్యోగ విరమణ చేశారు. దీంతో విభాగం మూతపడుతుందని గ్రహించిన అప్పటి పరిపాలనాధికారులు ఉద్యోగ విరమణ చేసిన ఫిజియోథెరపిస్టునే రెండేళ్ల పాటు కాంట్రాక్టు పద్ధతిలో నియమించారు. అయితే ఈ ఒప్పందం సైతం రెండేళ్ల క్రితం ముగిసింది. అదే వైద్యుడిని కాంట్రాక్టు పద్ధతిలో యథావిధిగా కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు ఫిజియోథెరపీ విభాగంలో పూర్తిస్థాయిలో ఫిజియోథెరపిస్టులను ప్రభుత్వం నియమించకపోవడంతో ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలందడం లేదు. అంతేకాకుండా ఈ విభాగానికి కేటాయించిన రూ.40 లక్షల విలువగల పరికరాలు తుప్పు పట్టిపోతున్నాయి.

అధ్వానంగా వైద్య సేవలు

వివిధ ప్రమాదాల్లో గాయపడినవారు, పక్షవాతంతో అవస్థలు పడుతున్న వారు, నరాల బలహీనతతో ఇబ్బందులు పడుతున్న వారికి ఆయా విభాగాల వైద్యులు అందించే చికిత్స, ఔషధాలతోపాటు ఫిజియోథెరపీ వైద్యం కూడా కీలకమే. అయితే ఆస్పత్రిలో ఫిజియోథెరపిస్టుల లేమితో రోగులకు నామమాత్రపు చికిత్సలు చేస్తున్నారు. ఈ విభాగానికి ప్రతి రోజు 150 నుంచి 200 మంది రోగులు చికిత్సల కోసం వస్తుంటారు. ఈ ఇద్దరు ఫిజియోథెరపిస్టులతోపాటు ఫిజియోథెరపీ విద్యార్థులు వీరికి చికిత్స చేస్తున్నారు. అంతేకాకుండా విభాగంలో అన్ని పరికరాలను సైతం ఉపయోగించుకోలేకపోతున్నారు. ఉన్నదంటే ఉన్నది అనే చందంగా తయారైంది ఫిజియోథెరపీ విభాగం పరిస్థితి.


తుప్పు పట్టిన పరికరాలు

సదరం సర్టిఫికెట్ల మంజూరులో జాప్యం

ఎంజీఎం ఆస్పత్రిలో నిర్వహించే సదరం శిబిరాల్లో ఫిజియోథెరపీ విభాగం కీలకం. సర్టిఫికెట్ పొందే వికలాంగులు వికలాంగత్వం కలిగా ఉన్నారా లేదా అని ఫిజియోథెరపీ విభాగం నిర్ధారించాల్సి ఉంటుంది. ఫిజియోథెరపిస్టుల కొరతతో అసలు సర్టిఫికెట్ల మంజూరులో ఏమి జరుగుతుందో తెలియని దుస్థితి నెలకొంది. అంతేకాకుండా సిబ్బంది లేమితో వికలాంగులు ప్రదక్షిణ చేయాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి విభాగంలో సరిపడా సిబ్బందిని నియమించాలని రోగులు కోరుతున్నారు.

పనుల్లో జాప్యం

- 15 లోగా పూర్తి చేయాలి
- అధికారులకు కలెక్టర్ మురళి ఆదేశం
- మహా జాతరపై మేడారంలో సమీక్ష


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మురళి

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర సమయం దగ్గరపడుతున్నందున అభివృద్ధి పనులను ఈనెల 15లోగా పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి అధికారులను ఆదేశించారు. జాతర అభివృద్ధి పనులపై ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏఏ శాఖల పనులు ఎంత శాతం పూర్తయ్యాయి, ఇంకా కావాల్సిన పనుల వివరాలపై శాఖల వారీగా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.

ఆర్‌డబ్ల్యూఎస్ పనుల్లో వేగం పెంచాలి

ఆర్‌డబ్ల్యూఎస్ పనుల్లో మరింత వేగం పెంచాలని కలెక్టర్ ఆ శాఖ అధికారులకు సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణ పనుల వివరాలను ఈఈ నిర్మలను అడిగారు. మరుగుదొడ్ల కోసం బేస్‌మెంట్లు నిర్మిస్తున్నారని చెప్పారు. కన్నెపల్లి సారలమ్మ గుడి వద్ద పాస్టిక్ రెడీమేడ్ ట్యాయిలెట్లను ఎందుకు నిర్మించలేదని కలెక్టర్ ప్రశ్నించారు. అడ్వాన్స్‌గా కొంత నగదు చెల్లిస్తే ఏర్పాటు చేస్తామన్నారని వివరించారు. ప్రత్యామ్నాయంగా సెమీ జీఐ షీట్స్ మరుగుదొడ్లు నిర్మిస్తామని ఆమె తెలిపారు. జాతరలో ఆర్‌డబ్ల్యూఎస్ పనులే చాలా ప్రధానమని, పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఫారెస్ట్ భూముల్లో అటవీ శాఖ అధికారులు మరుగుదొడ్లను నిర్మించడానికి అంగీకరించడం లేదని ఈఈ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా డీఎఫ్‌ఓతో మాట్లాడారు.

ఆర్అండ్‌బీ పనులపై..

ఆర్అండ్‌బీ పనులలపై కలెక్టర్ సమీక్షించారు. 350 మీటర్ల రాఘవపట్నం రోడ్డుకు బీటీ వేయాలని కలెక్టర్ సూచించారు. కొండాయి నుంచి ఊరట్టం వరకు

రైతులకు సహకరించాలి

రైతుల భూముల్లో రోడ్డుకు ఆనుకుని ట్రంచ్ కొట్టొద్దని, ఐదు మీటర్ల దూరం వదిలేసి ట్రంచ్ కొట్టేలా చూడాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రోడ్ల వెంట ఉన్న రైతుల భూములను వ్యాపార సముదాయాల కోసం అద్దెకు ఇచ్చే అవకాశం కల్పించాలన్నారు. దేవాదాయశాఖ, శానిటేషన్, ట్రాన్స్‌కో, వైద్యశాఖ పనుల ఏర్పాట్లపై కలెక్టర్ ఆరా తీశారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో కొత్త స్థలంలో కూడా విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్, మరుగుదొడ్ల పనులపై ప్రత్యేకంగా వారం రోజుల్లో సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జాతరలో వైద్య సేవలు, క్యాంపుల ఏర్పాట్లపై డీఎంహెచ్‌ఓతో కలెక్టర్ చర్చించారు.

బ్లూ బుక్ తయారు చే

2018 జాతర అనంతరం పలు
బ్లూ బుక్ తయారు చేయాలని క
రైన ఇబ్బందులు, భవిష్యత్ జాత
మేరకు ప్రణాళిక తయారు చేయ
ప్రతి శాఖ పనికి సంబంధించిన
బ్లూ బుక్‌పై తయారీ ఫిబ్రవరిలో
వేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్
కలెక్టర్ గౌతమ్‌కుమార్, డీఎఫ్‌ఓ
డీటీడీఓ మంకిడి ఎర్రయ్య, డీఎ

పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం జాతరలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని డీపీఓ చంద్రమౌళి అన్నారు. మేడారంలో మంగళవారం ఆయన పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. స్నానఘట్టాలపై చెత్తాచెదారం, పాకురు తొలగించేందుకు ముందుగా బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. మేడారంలోని ఏ ఏ ప్రాంతాల్లో చెత్త సేకరిస్తున్నారని పంచాయతీ కార్యదర్శులను అడిగారు. భక్తులు, అధికారులు మెచ్చేలా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సుబాహనొద్దీన్ ఉన్నారు.

పార్కింగ్ స్థలాలను

ఎస్ఎస్‌తాడ్వాయి: జాతరలో
జిల్లా అడిషనల్ ఎస్పీ రాజ
మురళి మంగళవారం పరి
మేడారం వరకు అటవీశా
స్థలాలను వారు సందర్శించ
ఎస్పీ స్థానిక అధికారులకు త
పార్కింగ్ స్థలాలు ఏర్పాట్లు
వేందర్‌రెడ్డి, పస్రా సీఐ బాల

మేడారం కళకళ

ఎస్ఎస్‌తాడ్వాయి: అభివృద్ధి పనులతో మేడారం కళకళలాడుతోంది. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.80.55 కోట్ల నిధులతో ఆయా శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. నిన్నామొన్నటి వరకు కుగ్రామంగా ఉన్న మేడారం ప్రస్తుతం పట్టణ శోభ సంతరించుకుంది.


స్నాన ఘట్టాల వద్ద ఏర్పాటు చేసిన బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్




సింగరేణి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సులభ్ కాం



ం వద్దు



ే రోడ్డు నిర్మాణ పనులకు అటవీశాఖ అధికారులు ్డపడుతున్నారని కలెక్టర్‌కు చెప్పారు. ఈవిష ంపై కలెక్టర్ డీఎఫ్ఓ కిరణ్‌తో చర్చించారు. రిజర్వ్ రెస్టులో బీటీ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ంచి అనుమతులు తీసుకోవాలని డీఎఫ్ఓ ్పారు. ఐదు కల్వర్టులను పూర్తి చేసి, అనుమతి ్చిన తర్వాతే రోడ్డు పనులు చేపట్టాలని కలెక్టర్ ్పారు. పస్రా నుంచి మేడారం వరకు పవర్, పేపర్ ్చ్ వర్క్ పూర్తయినట్లు అధికారులు కలెక్టర్‌కు రించారు. జాతరలో బారికేడ్ల ఏర్పాట్లపై కలెక్ట ు అడిగి తెలుసుకున్నారు. చిలుకలగుట్ట నుంచి మ్మక్క ఆర్చీ వరకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని క్టర్ అధికారులతో చర్చించారు.

యాలి

అభివృద్ధి పనులపై ఆయశాఖల అధికారులు లెక్టర్ సూచించారు. జాతరలో భక్తులకు ఎదు తరలో పనులపై అధికారులు తమ ఆలోచనల ాలని పేర్కొన్నారు. దీంతోపాటు జాతరలో ఫొటోలను కూడా తీయాలని వివరించారు. ఆయా శాఖల అధికారులతో ప్రత్యేక సమా ్ తెలిపారు. పీఓ చక్రధర్‌రావు, ములుగు సబ్ రవికిరణ్, ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి, ంహెచ్ఓ అలెం అప్పయ్య పాల్గొన్నారు.

ం పరిశీలించిన అడిషనల్ ఎస్పీ


పార్కింగ్ స్థలాలను జయశంకర్ భూపాలపల్లి మహేంద్రనాయక్, వరంగల్ అడిషనల్ డీసీపీ శీలించారు. వెంగ్లాపూర్ నుంచి మొదలుకుని , పోలీసు శాఖ సిద్ధం చేస్తున్న పార్కింగ్ ారు. పార్కింగ్ స్థలాల ఏర్పాట్లపై అడిషనల్ ్గిన సూచనలు చేశారు. విశాలమైన ప్రదేశాల్లో చేస్తున్నట్లు తెలిపారు. ములుగు డీఎస్పీ రాఘ ాజీ, ఎస్సై కరుణాకర్‌రావు ఉన్నారు.



ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్మించిన గదులు



ంప్లెక్స్, నూతనంగా నిర్మించిన సబ్ స్టేషన్





నిర్మాణమవుతున్న ఆర్టీసీ



మేడారంలో నిర్మిస్తున్న ట్రైబల్ మ్యూజియం

మేడారంలో ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ అధికారులు కోటి రూపాయలతో ట్రైబల్ మ్యూజియం నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో చేపట్టిన మ్యూజియం పనులు 75 శాతం పూర్తికావొచ్చాయి. సంవత్సరాలుగా కొనసాగుతున్న మ్యూజియం పనులు ఓ కొలిక్కి రావడంతో ఆదివాసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గిరిజనుల పనిముట్లు, గిరిజన సంస్కృతీసంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఆనవాళ్లను మ్యూజియంలో ఏర్పాటు చేయనున్నారు. మేడారం సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ మ్యూజియంగా అధికారులు నామకరణం చేశారు.

- మేడారంలో ముస్తాబవుతున్న ట్రైబల్ మ్యూజియం
- రూ. కోటితో పనులు
- గ్రామాల్లో పర్యటిస్తున్న ఐటీడీఏ బృందం
- గిరిజన వస్తువుల సేకరణ షురూ

ఎన్నాళ్లకెన్నాళ్లకు..

ఏటూరునాగారం:

పూర్వ కాలంలో గిరిజనులు వాడిన పనిముట్లు, దేవతల ప్రతిమలు, కట్టెతో తయారు చేసుకున్న సామగ్రిని సేకరించేందుకు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏజెన్సీ గ్రామాల్లో పర్యటిస్తోంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ సెంట్రల్ గిరిజన మ్యూజీఎం కీపర్‌గా పనిచేస్తున్న శంకర్‌రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పెసా కన్వీనర్ కొమురం ప్రభాకర్, ఆర్ఓఎఫ్ఆర్ డీటీపీ ఆపరేటర్ పెనక ప్రభాకర్, హైదరాబాద్ మ్యూజియానికి చెందిన రామకృష్ణ పది రోజుల నుంచి ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయి, వాజేడు, వెంకటాపురం(కే) మండలాల్లో తిరిగి ప్రత్యేకంగా తయారు చేసిన గిరిజన సామగ్రిని సేకరించారు. మరో 20 రోజులపాటు తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ గిరిజన ప్రాంతాలను సందర్శించి ప్రత్యేక సామగ్రిని కూడా సేకరించనున్నారు. జాతర జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరుగనుంది. జాతర ప్రారంభంలోపే మ్యూజియాన్ని ప్రారంభించనున్నారు.

కమిటీ ఏర్పాటు..

మ్యూజియంలో ఎలాంటి వస్తువులు, ఏ విధంగా అమర్చాలనే విధివిధానాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. మ్యూజియానికి చైర్మన్‌గా జిల్లా కలెక్టర్ మురళి, వైస్ చైర్మన్‌గా ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు, కన్వీనర్‌గా హైదరాబాద్ మ్యూజియం క్యూరేటర్ సత్యనారాయణ, కమిటీ సభ్యులుగా మేడారం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, మేడారం ట్రస్టు చైర్మన్ కాక లింగయ్య వ్యవహరిస్తారు. వీరి అనుమతితోనే మ్యూజియంలో గిరిజన సంస్కృతీసంప్రదాయాలను చూపించే వస్తువులు నిక్షిప్తం చేయనున్నారు. ఇందుకోసం రూ.30 లక్షల నిధుల మంజూరయ్యాయి.



బుట్ట



వస్తువులను సేకరిస్తున్న అధికారులు



పప్పు దినుసులు దంచుకునే రోలు



ఊత్తి



ఇప్పపువ్వు బుట్ట



కొడవలి



వస్తువులను కొనుగోలు చేస్తున్న అధికారులు



రోకళ్లు

డోలు



దేవతల పడగ

నిధుల మంజూరు ఇలా..

గిరిజనుల వస్తువుల సేకరణకు	రూ. 3 లక్షలు
గిరిజనులకు కళాకృతుల ఏర్పాటు	రూ. 17.50 లక్షలు
దేవతల ప్రతిమల ఏర్పాటుకు	రూ. 50 వేలు
కళారూపాల చిత్రాలకు	రూ.1.25 లక్షలు
ఫొటో ఎగ్జిబిషన్‌కు	రూ.1 లక్షలు
ఆడియో, వీడియో చరిత్ర	రూ. 50 వేలు
జాతర ప్రాముఖ్యతను వివరించే పుస్తకం	రూ. 50 వేలు
గ్యాలర్స్, షోకేజ్‌ల ఏర్పాటుకు	రూ.4.75 లక్షలు
రవాణా ఖర్చులకు	రూ. 1 లక్ష



భూపతిపూర్ గిరిజనులతో మ్యూజియం వస్తువుల సేకరణ బృందం

సమాచారం

నేడు ఇంటరాక్టివ్ క్లాస్ రూమ్‌ల ప్రారంభం

కాజీపేట అర్బన్: కాజీపేటలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో 1.5కోట్ల నిధులతో ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్స్, ఐసీటీ అకాడమీ ఇంటరాక్టివ్ క్లాస్ రూమ్‌లు, ల్యాబ్‌లు బుధవారం ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు ప్రారంభించనున్నట్లు నిట్ పీఆర్వో రవీందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంకేతిక విద్యను బోధించే కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ అధ్యాపకులకు బోధనలో అత్యాధునిక మెళకువలు అందించేందుకు రెండు సంవత్సరాల క్రితం నిట్‌లో ఎలక్ట్రానిక్స్, ఐసీటీ అకాడమీని ప్రారంభించారు. నిట్ డైరెక్టర్ చీఫ్ ప్యాటర్న్‌గా వ్యవహరిస్తూ ఏకకాలంలో 250 మంది అభ్యర్థులు బోధనను అందించేందుకు 1.5 కోట్లతో అత్యాధునిక క్లాస్‌రూంలు, ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు. నిట్‌లోని ఐసీటీ అకాడమీ ద్వారా రాబోయే రోజుల్లో ఐఐటీ రూర్కీ, జబల్‌పూర్, నిట్‌పాట్నా, ఎంఎన్ఐటీ జైపూర్‌లోని అధ్యాపకులకు సేవలందించనున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

హన్మకొండ: తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 నూతన సంవత్సర డైరీని బుధవారం ఆవిష్కరించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు హన్మకొండ సహకారనగర్ (హంటర్ రోడ్డు)లోని విష్ణుప్రియ గార్డెన్‌లో జరగనున్న విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సభలో 2018 డైరీని ఆవిష్కరించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

6న జెడ్పీ సర్వసభ్య సమావేశం

హన్మకొండ: జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 6న జరగనుందని జెడ్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎస్.విజయ్‌గోపాల్ తెలిపారు. హన్మకొండలోని జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో 6న ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, అధికారులు హాజరు కావాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

జనగామలో నకిలీ నోట్లు



జిల్లా కేంద్రం అడ్డాగా దందా

- రూ.2 వేలు, రూ.500 నోట్ల తయారీ
- పాకిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి కరెన్సీ పేపర్?
- సీసీ ఫుటేజీల ఆధారంగా పోలీసుల విచారణ

జనగామ: కష్టపడకుండా రూ.కోట్లు సంపాదించాలనే అత్యాశతో కొంతమంది నకిలీ నోట్ల వ్యాపారాన్ని ఎంచుకుంటున్నారు. పెద్ద నోట్ల రద్దు (డీమానిటైజేషన్) తర్వాత కొత్తగా వచ్చిన రూ.2 వేల నోటు తయారీపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. టెక్నాలజీని ఆసరాగా చేసుకుని నకిలీ నోట్లను తయారు చేస్తూ జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాల పరిధిలో బ్రోకర్లను నియమించుకుని నకిలీ నోట్ల చెలామణి చేస్తున్నట్లు సమాచారం. అసలు రూ.30 వేలు ఇస్తే దొంగ నోట్లు రూ.లక్ష ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. తీగ లాగితే డొంక కదిలినట్టుగా ఒక్కో విషయం బయటకు వస్తోంది.

జనగామ జిల్లా కేంద్రంగా నకిలీ నోట్ల చెలామణి సాగిస్తున్నట్లు తెలుస్తోంది. రహస్య ప్రదేశంలో కంప్యూటర్, ప్రింటర్లు, స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేసుకుని రూ.2 వేలు, రూ.500 నకిలీ నోట్లు తయారు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. నకిలీ నోట్లను తయారీకి అవసరమయ్యే పేపర్‌ను హైదరాబాద్‌కు చెందిన ఏజెంట్ల ద్వారా తెప్పించుకున్నారు. ఈ పేపర్ పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి రవాణా చేసుకుంటున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెండు వైపులా అచ్చు వేయగలిగే వారికే నకిలీ నోట్ల తయారీ సాధ్యమవుతుందని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి.

రాత్రి సమయంలోనే ముద్రణ..

జనగామ వ్యక్తులతోపాటు హైదరాబాద్, ఉమ్మడి జిల్లాలోని భూపాలపల్లి, వరంగల్‌కు చెందిన కొంత మంది ముఠాగా ఏర్పడి జిల్లా కేంద్రంగా నకిలీ నోట్లు చెలామణి చేస్తున్నారనే అనుమానం కలుగుతోంది. కేవలం రాత్రి సమయంలోనే నోట్లను ముద్రిస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరికి అనుమానం రాకుండా ముద్రించిన నోట్లను మార్కెట్‌లో చెలామణి అయ్యేలా పక్కా ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లా కేంద్రంతోపాటు మండల, గ్రామాల్లోని పలువురు వ్యక్తులను పరిచయం చేసుకుని ఒకటికి ఏడు రెట్లు డబ్బులు ఇస్తామని ఎరచూపుతున్నారనే ప్రచారం జరుగుతోంది.

పోలీసుల అదుపులో ముగ్గురు?



నకిలీ నోటు మార్చిన వ్యక్తి కారు వివరాలను సీసీ ఫుటేజీను పరిశీలిస్తున్న జనగామ ఎస్సై పరమేశ్వర్

నకిలీ నోట్లు చెలామణి చేస్తున్న ముగ్గురిని జనగామ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గత నెల 28న జిల్లా కేంద్రంలోని ఓ కిరాణా దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు రూ.2 వేల నకిలీ నోటుతో సరుకులను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. సదరు వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీ పుటేజీల ఆధారంగా విచారణ కొనసాగించారు. కారులో ఎవరు వచ్చారనే కోణంలో వివరాలు సేకరించారు. రెండు రోజుల క్రితం ముగ్గురు వ్యక్తులతో పాటు రెండు కార్లు, కంప్యూటర్, ప్రింటర్, స్కానర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇందులో ఇద్దరు వ్యక్తులు జనగామకు చెందిన వారు కాగా.. మరో వ్యక్తి అడ్రస్ తెలియాల్సి ఉన్నట్లు నిఘా వర్గాల సమాచారం. కాగా, డీమానిటైజేషన్ సమయంలో జనగామకు చెందిన ఇద్దరు వ్యక్తుల ప్రమేయం సంచలనం కలిగించింది. ఒకరిని భూపాలపల్లి, మరొకరిని హైదరాబాద్ పోలీసులు పట్టుకుపోయిన విషయం అందరికి తెలిసిందే. ఎక్కడ నకిలీ నోట్ల ముఠా పట్టుబడినా జనగామ పేరు వినిపించడం ఆందోళన కలిగిస్తోంది.

విచారణ చేస్తున్నాం



గత నెల జిల్లా కేంద్రంలో రూ.2 వేల దొంగ నోటు వచ్చిన సంఘటనలో కేసు నమోదు చేసినం. దీనిపై విచారణ కొనసాగిస్తున్నాం. ఇప్పటి వరకు ఎవరినీ అదుపులోకి తీసుకోలేదు. దొంగ నోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయనే దానిపై ఆరా తీస్తున్నాం.

– బాపురెడ్డి, ఏసీపీ, జనగామ

కేయూ విద్యార్థుల ఆందోళన

- పీజీ సెమిస్టర్ పరీక్షలు వాయిదావేయాలని డిమాండ్
- సమావేశం అనంతరం వాయిదా వేసిన అధికారులు
- 17నుంచి మళ్లీ పరీక్షలు



ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో పీజీ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదావేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మంగళవారం పలు పీజీ కోర్సుల మొదటి సెమిస్టర్ విద్యార్థులు పరిపాలనా భవనంలో వీసీ చాంబర్‌వద్ద ఆందోళనకు దిగి ధర్నా చేశారు. సిలబస్ పూర్తికానందునా మొదటి సెమిస్టర్ పరీక్షలు ఈనెల 5నుంచి జరగబోయే వాటిని వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. పరీక్షలు నిర్వహిస్తే తాము బహిష్కరిస్తామని హెచ్చరించారు. ధర్నాలో పీడీఎస్‌యూ కేయూ ఇన్‌చార్జి సూత్రపు అనిల్, బాధ్యులు వెంకటరెడ్డి, సంపత్, ఉపేందర్, రంజిత్, సాయి, సౌజన్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్స్, హెచ్‌ఓడీలతో సమావేశం..

విద్యార్థుల ఆందోళనతో క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో యూనివర్సిటీ అధికారులు ప్రిన్సిపాల్స్, హెచ్‌ఓడీలతో, పరీక్షల నియంత్రణాధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదావేయాలని నిర్ణయించారు. ఈనెల 17నుంచి పీజీ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షలు నిర్వహించనున్నామని పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మహేందర్‌రెడ్డి వెల్లడించారు.

కేయూ ముచ్చట్లు

ఉద్యోగాల కోసం ఉద్యమించాలి

ఓయూ ప్రొఫెసర్ ఖాసీం



సభలో అభివాదం చేస్తున్న ఓయూ ప్రొఫెసర్ ఖాసీం తదితరులు

కేయూ క్యాంపస్: ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువత ఉద్యమించాలని ఓయూ ప్రొఫెసర్ ఖాసీం పిలుపునిచ్చారు. ఉద్యోగాల సాధన పోరాట యాత్ర గత నెల 27న హైదరాబాద్‌లో ప్రారంభం కాగా మంగళవారం కాకతీయ యూనివర్సిటీకి చేరుకుంది. ఈ సందర్భంగా ముగింపు బహిరంగ సభ నిర్వహించేందుకు వామపక్ష విద్యార్థి యువజన సంఘాల బాధ్యులు ఉపక్రమించారు. సభకు కేయూ వీసీ అనుమతి ఇవ్వకపోవడంతో పాటు పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో కేయూలోని ఎస్‌డీఎల్‌సీఈ ప్రాంగణంలోని వేపచెట్టు కింద ఖాసీం విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, డిగ్రీ కళాశాలల్లోనూ అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అంతేగాకుండా అందులో పనిచేసే కాంట్రాక్టు లెక్చరర్లకు రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి నేటికి రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం ఎలాంటి జీఓ తీసుకురాలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యమించే వారిగొంతు నొక్కాలని చూస్తుందన్నారు. నిరుద్యోగ విద్యార్థి, యువజన సంఘాలు ఉద్యోగ నియామకాలు జరపాలని పోరాడుతున్నారని, కేయూలో కనీసం సభ నిర్వహించేందుకు కూడా వీసీ, రిజిస్ట్రార్‌లు అనుమతించకపోవటం గర్హనీయమన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తోందని ఖాసీం విమర్శించారు. తెలంగాణ సాధించుకున్న సందర్భంలోనే రాష్ట్రంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేసి నిష్పలాంటి చైర్మన్‌ను నియమిస్తామని, రాష్ట్రంలోని ఒక లక్షా 7వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పిన కేసీఆర్ అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు 10 వేల ఖాళీలనే భర్తీ చేశారని.. మిగతా పోస్టులు ఎప్పుడు భర్తీచేస్తారని ప్రశ్నించారు. ఈ సభలో పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి అన్వేష్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వ రంగంలో ఉద్యోగ ఖాళీలతో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. నియంతలా వ్యవహరించిన ప్రభుత్వాలకు ఏ గతిపట్టిందో రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి అదే గతి పట్టనుందన్నారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.విజయ్‌కుమార్, ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర కార్యదర్శి రవి, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి శివ రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కె.రమేష్, ఏఐఎస్‌బీ ఉపాధ్యక్షుడు హాకీంనవీద్, టీవైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఫణికర మోహన్ మాట్లాడారు. కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు దొగ్గెల తిరుపతి, దుర్గం సారయ్య, చిరంజీవి, నాగార్జున, క్రాంతి, నరేష్, చందు, వెంకట్, వీరభద్రం, నరేష్, చందు, రాజేష్, నర్సింగరావు, రాజేంద్రప్రసాద్, నాగరాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



పంచ్ పడితే పతకమే!



- ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో రాణిస్తున్న తెలుగుతేజం
- సూపర్ బాక్సింగ్ లీగ్‌లో ఉత్తమ ప్రతిభ
- దేశసేవ చేస్తూనే క్రీడల్లో రాణిస్తున్న జవాన్
- ఒలింపిక్స్ పతకమే లక్ష్యమంటున్న వెంకటేశ్వర్లు


సాధించిన పతకాలతో వెంకటేశ్వర్లు..

ఎక్కడో మారుమూల తండాలో పుట్టిన ఆ యువకుడు అంతర్జాతీయ స్థాయి బాక్సర్‌గా ఎదిగాడు. దేశసేవ కోసం సైనికుడైనా.. తాను నేర్చుకున్న బాక్సింగ్‌ను వదల్లేదు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి మండలం దొక్కలబావి తండాకు చెందిన సఫావత్ వెంకటేశ్వర్లు ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో మన రాష్ట్రానికి పతకాల పంట పండిస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

- తిరుమలగిరి నుంచి అశోక్

ఆర్మీలో పనిచేస్తూనే..

నల్లగొండలోని మార్కోని ఐటీఐ కళాశాలలో చదువుతున్న సమయంలోనే బాక్సింగ్ వైపు మళ్లాడు వెంకటేశ్వర్లు. అప్పట్లో వన్‌టౌన్ ఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్న జిలానీ.. వెంకటేశ్వర్లుకు అండగా నిలిచారు. చదువుకు అవసరమైన పుస్తకాలతోపాటు, బాక్సింగ్ కోచింగ్‌కు అన్ని విధాలా సాయం చేశారు. దీంతోపాటు మల్లేష్ మాస్టర్ వద్ద కోచింగ్‌తో మిషన్ ఆన్ రింగ్‌గా మారాడు. వివిధ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు గెలిచే స్థాయికి ఎదిగాడు. రెండుసార్లు ప్రొఫెషనల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రపంచ చాంపియన్ అయిన అమీర్‌ఖాన్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నాడు వెంకటేశ్వర్లు. రక్షణ శాఖలో జవాన్‌గా ఉద్యోగం చేస్తున్నాడు, సెలవుల్లో బాక్సింగ్‌లో శిక్షణ తీసుకుంటూ వివిధ వేదికలపై రాణిస్తున్నాడు.

అంతర్జాతీయ స్థాయికి..

- ఇటీవల ఢిల్లీలో జరిగిన సూపర్ బాక్సింగ్ లీగ్‌లో 57.5 కేజీల కేటగిరీలో సిల్వర్ మెడల్ సాధించాడు. సినీనటులు సునీల్‌శెట్టి, రాణాల బాహుబలి బాక్సింగ్ టీమ్‌లో దక్షిణ భారతదేశం నుంచి ప్రాతినిధ్యం వహించిన ఏకైక ఆటగాడిగా గుర్తింపు పొందాడు.
- మూడుసార్లు ఆలిండియా నేషనల్ చాంపియన్ షిప్‌లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించాడు. 2013లో తమిళనాడు కాట్‌పాడ్‌లో సౌత్‌జోన్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ పొందాడు.
- వెస్ట్‌బెంగాల్ దుర్గాపూర్‌లో జరిగిన ప్రెసిడెంట్ కప్‌లో ప్రతిభ చూపాడు.



ప్రొఫెషనల్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జనవరి 15 నుంచి 30 వరకు బ్యాంకాక్‌లో 52 కేజీల విభాగంలో జరిగే ట్రైనింగ్ కమ్ ఫైట్‌కు అర్హత సాధించాడు వెంకటేశ్వర్లు. ఈ పోటీల్లో దేశం తరపున కేవలం ఇద్దరికి మాత్రమే చోటు దక్కింది. వెంకటేశ్వర్లు ట్రైనింగ్ కమ్ ఫైట్‌లో విజయం సాధించాలని ఆశిద్దాం.



> ద్రాక్ష అధికంగా సాగయ్యే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. ముఖ్యంగా ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో విస్తృతంగా పండించే వారు. అయితే కొన్నేళ్లుగా రైతులు ద్రాక్ష సాగుకు దూరంగా జరుగుతూ వస్తున్నారు.

> ఐదారేళ్ల క్రితం వరకు ఇక్కడి ద్రాక్షను విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేవారు. ఇప్పుడు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అందని ద్రాక్ష!

రాష్ట్రంలో గణనీయంగా తగ్గిపోయిన ద్రాక్ష సాగు.. సంక్రాంతి తర్వాత మార్కెట్‌లోకి మహారాష్ట్ర సరుకు

గజ్వేల్ నుంచి యెన్నెళ్లి సురేందర్:

తెలంగాణలో ద్రాక్ష సాగుకు ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాలే ఆధారం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా కొంత విస్తీర్ణం సాగయ్యేది. మొత్తంగా యేటా 50వేల ఎకరాలకుపైగా తోటలు సాగులోకి వచ్చేవి. ప్రత్యేకించి ఉమ్మడి మెదక్ జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం ద్రాక్ష సాగులో సింహభాగాన్ని ఆక్రమించేది. విదేశాలకు ఎగుమతి చేసే సీడ్‌లెస్ థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు ఈ ప్రాంత రైతులు ప్రధానంగా సాగుచేసేవారు. విదేశాలకే కాకుండా కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు కూడా ద్రాక్ష ఎగుమతయ్యేది. కానీ ఈ ఏడాది దిగుమతి చేసుకోవాల్సిందే.

మహారాష్ట్ర నుంచి 'ద్రాక్ష'..

మహారాష్ట్రలో జనవరి మొదటి వారం నుంచి తోటలు కోతకు వస్తుంటాయి. తెలంగాణ జిల్లాల్లో ఫిబ్రవరి చివరి వారంలో కోతకు వస్తాయి. ఒకవేళ ఇక్కడ అడపాదడపా థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు సాగు చేసినా అవి గోళీల్లా గుండ్రంగా ఉంటాయి. కానీ మహారాష్ట్రలో సూపర్ సొనాక, మానిక్‌చమన్ లాంటి రకాలు చిటికెన వేలు ఆకారంలో ఉండి మార్కెట్‌లో వినియోగదారుల్ని బాగా ఆకర్షిస్తున్నాయి. వీటి దెబ్బకు మన ద్రాక్ష తట్టుకోలేదు.

గణనీయంగా పడిపోయిన సాగు విస్తీర్ణం

2007, 2008 సంవత్సరాల్లో వాతావరణ ప్రతికూల పరిస్థితుల కారణంగా కోట్లల్లో నష్టపోయిన రైతులు ద్రాక్ష సాగంటేనే జంకే పరిస్థితి నెలకొన్నది. తెలంగాణలో అప్పట్లో 50,000 ఎకరాలకుపైగా ద్రాక్ష తోటలు సాగులోకి వస్తే... ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లా, రంగారెడ్డి జిల్లా కలుపుకొని వెయ్యి ఎకరాలు కూడా సాగులోకి రావడం లేదు. ద్రాక్షతోటల స్థానంలో కాస్త లాభసాటిగా ఉండే కూరగాయల సాగుపై దృష్టి సారించారు. సంక్రాంతి తర్వాత మహారాష్ట్ర సరుకు మార్కెట్‌లోకి వచ్చే అవకాశముంది. ఈ ఏడాది కిలో ధర రూ.60 వరకు పలకనుందని అంచనా.


> ఉదాహరణకు గజ్వేల్ నియోకవర్గంలో 2008లో **1500** ఎకరాల్లో ద్రాక్ష సాగులో ఉండగా అది 2009, 2010లో **150** ఎకరాలకు తగ్గిపోయింది. 2013–14లో **40** ఎకరాలకు పడిపోయింది. ప్రస్తుతం కూడా అదే పరిస్థితి నెలకొన్నది. ఉమ్మడి మెదక్ జిల్లా మొత్తంగా చూస్తే సాగులో ఉన్నది వంద ఎకరాల్లోపే. ఇక్కడ తొమ్మిదేళ్లక్రితం మూడు వేల ఎకరాల్లో 'ద్రాక్ష' సాగైంది.

2006 వరకు ఓకే.. ఆ తర్వాతే..

ఎకరా ద్రాక్ష తోట సాగు చేయాలంటే పదేళ్ల క్రితం కూలీలు, ఎరువులు, ఫంగీసైడ్స్, ఇతర అవసరాలు కలుపుకొని రూ. రెండు లక్షల వరకు పెట్టుబడి అయ్యేది. ప్రస్తుతం ఇది రెట్టింపైంది. ఇంత భారీ పెట్టుబడి పెట్టినా 2006 వరకు రైతులు లాభాలే గడించారు. 2007 నుంచి ద్రాక్ష తోటల సాగుకు సంబంధించి సీను ఒక్కసారిగా మారిపోయింది. ద్రాక్షతోటలు సాధారణంగా జనవరి రెండో వారం నుంచి ఏప్రిల్ నెలలో కోతకు వస్తుంటాయి. ఈ క్రమంలో 2007, 2008 సంవత్సరాల్లో సరిగ్గా కోతల సమయాల్లోనే అకాల వర్షాలు కురిశాయి. 2008లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. మార్చి 23 నుంచి 31 వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఈ పరిణామం వల్ల ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలు మండలాల్లోనే కాకుండా రాష్ట్రంలో సాగవుతున్న ద్రాక్ష తోటలకు ఫంగస్ సోకి పళ్లన్నీ విషతుల్యమయ్యాయి. ఈ పరిస్థితుల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

మహారాష్ట్రలో ప్రభుత్వం అండ..

మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి ద్రాక్ష రైతులను ప్రోత్సహిస్తున్నది. కొత్తగా ద్రాక్ష సాగుకు సిద్ధమయ్యే రైతులకు బ్యాంక్ రుణం, ఫంగీసైడ్స్, ఫెస్టిసైడ్స్, ఆధునిక పరికరాలు, పందిరి అల్లడానికి వైరు, డ్రిప్ తదితర సౌకర్యాలను కల్పిస్తున్నది. ఒక వేళ రైతులు నష్టపోతే ఎకరాకు రూ. లక్ష వరకు పరిహారాన్ని అందిస్తున్నది. అంతేకాకుండా బ్యాంకుల్లో పంట రుణాలను రెన్యూవల్ చేస్తున్నది. వీటన్నింటికి తోడు రైతులకు మంచి మార్కెటింగ్ సౌకర్యాన్ని సైతం కల్పిస్తోంది.



'బుజ్జిగాడు బద్మాష్' ట్రైలర్ విడుదల

హన్మకొండ చౌరస్తా: పన్నీరు మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న 'బుజ్జిగాడు బద్మాష్' సినిమా ట్రైలర్‌ను మంగళవారం హన్మకొండలోని ప్రెస్‌క్లబ్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత పన్నీరు పార్థసారథి మాట్లాడుతూ అల్లరిచిల్లరగా తిరిగే యువకుడు ప్రేమలో పడగా, ప్రేమించిన యువతి హత్యకు గురవుతుందని, ఈ నేపథ్యంలో ఆ యువకుడు పడ్డ కష్టాలు ఏంటి? హత్యకు కారణాలపై సస్పెన్స్‌తో కూడిన కథ ఆద్యంతం ఆకట్టుకుంటుందని తెలిపారు. ఈ సినిమాకు దర్శకుడిగా శివానంద, కెమెరామెన్‌గా రంజిత్, కొరియోగ్రాఫర్‌గా ప్రశాంత్, ఫైట్ మాస్టర్ సూపర్‌నందర్, సంగీతం మోహన్‌సాదు, హీరో, హీరోయిన్లుగా కృష్ణార్జున్, ప్రాచిసర్కార్ నటిస్తున్నారని తెలిపారు. సమావేశంలో రవి, సుధాకర్, స్నేహలత, సంజీవ్, సారయ్య పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడికి పరామర్శ

భీమారం: నగరంలోని 54వ డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు ధర్మనాయక్‌ను మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించారు. ధర్మనాయక్ తల్లి చుక్కమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతిచెందింది. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్ గుగులోత్ రాజునాయక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రుద్రోజు మణీంద్రనాథ్, గుగులోత్ కళ్యాణ్, సాంబయ్య, శంకర్, రవి, సుమన్ తదితరులు ఉన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ల ఆవిష్కరణ

విద్యారణ్యపురి: పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్‌ను మంగళవారం హన్మకొండలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంఈఓ వీరభద్రనాయక్, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దేవిరెడ్డి మాలకొండారెడ్డి, మండల అధ్యక్షుడు పి.రాజు, ప్రధాన కార్యదర్శి రవీందర్, బాధ్యులు సిద్దోజు లక్ష్మణాచారి, దయాసాగర్, ప్రభాకర్, వెంకటేశ్వర్‌రావు, రఘోత్తమరెడ్డి, జనార్దన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరణ

హసన్‌పర్తి: పీఆర్‌టీయూ(టీఎస్) డైరీని మంగళవారం స్థానిక తహసీల్దార్ ఉమారాణి ఆవిష్కరించారు. హసన్‌పర్తి మండల విద్యాశాఖ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యాప్రమాణాల పెంపు కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవీందర్, పీఆర్‌టీయూ అర్బన్ జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్.రాజు, హసన్‌పర్తి శాఖ అధ్యక్షుడు సుధాకర్‌రావు, ఎం.విజేందర్‌రెడ్డి, ప్రేమానందరెడ్డి, బి.సుధాకర్, డి.సుధాకర్, రోహిణి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



పేరు : శ్రీనివాస్

వ్యవసాయాధికారి, హసన్‌పర్తి

అంశం: ఈ పాస్ విధానం

హసన్‌పర్తి:

ప్రశ్న: ఈ–పాస్ మిషన్‌తో ఎరువుల విక్రయాలపై మీరేమంటారు?

జవాబు: జనవరి 1వ తేదీ నుంచి ఈ–పాస్ మిషన్ ద్వారా ఎరువుల విక్రయాలు జరుపుతున్నాం. ప్రతి ఫర్టిలైజర్ షాపు నిర్వాహకుడు తప్పనిసరిగా ఈ–పాస్ విధానాన్ని అమలు చేయాల్సిందే. రైతు ఆధార్‌కార్డు ఉంటేనే ఎరువులు అందించాలి.

ప్రశ్న: హసన్‌పర్తి మండలంలో ఎన్ని ఈ–పాస్ యంత్రాలు పంపిణీచేశారు?

జవాబు: మండలంలో 21 ఈ–పాస్ యంత్రాలు పంపిణీ చేశాం. ప్రాథమిక వ్యవసాయ సహకారం సొసైటీలకు నాలుగు, రిటైల్ ఫర్టిలైజర్ షాపులకు 17 మిషన్లు అందించాం.

ప్రశ్న: ఈ–పాస్ మిషన్ విక్రయాల వల్ల ప్రయోజనమేంటి?

జవాబు: భూసార పరీక్షలకనుగుణంగా రైతులు ఎంత మోతాదులో ఎరువులు వాడుతున్నాడనేది తెలుస్తుంది. దీంతో పాటు ప్రభుత్వం ఏమేరకు సబ్సిడీ ఇస్తోందో.. బిల్లులో స్పష్టంగా పేర్కొనాల్సి ఉంటుంది.

ప్రశ్న: అక్రమార్కులకు పాల్పడే ఫర్టిలైజర్ షాపుల నిర్వాహకులపై ఏమైనా చర్యలు తీసుకుంటారా?

జవాబు: ఈ–పాస్‌కు విరుద్ధంగా ఫర్టిలైజర్ షాపు నిర్వాహకులు అమ్మకాలు చేసినట్లయితే వారి దుకాణాల అనుమతి రద్దుచేస్తాం.

సిద్ధేశ్వరుడికి పుష్పార్చన

కాజీపేట అర్బన్: పౌర్ణమి, ఆరుద్ర నక్షత్రం సందర్భంగా హన్మకొండలోని సిద్ధేశ్వరాలయంలో మంగళవారం స్వామివారికి పుష్పార్చన చేశారు. అనంతరం మహాన్యాసపుర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు సిద్ధేశుని రవికుమార్, మధుకుమార్, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.



పూలతో అభిషేకం చేస్తున్న అర్చకుడు

వైభవంగా గాజుల పండుగ

హన్మకొండ కల్చరల్: హన్మకొండ ఎన్‌జీఓస్ కాలనీ రోడ్ స్నేహనగర్‌లోని శ్రీగోదామాధవ ఆధ్యాత్మిక ప్రచార కేంద్రంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం వైభవంగా గాజుల పండుగ నిర్వహించారు. శ్రీగోదామాధవ కేంద్రం నిర్వాహకులు ఆరుట్ల శ్రీనివాసాచార్య స్వామి ఆధ్వర్యంలో ఉదయం నుంచి ఆపదుద్ధారక స్తోత్ర పారాయణం పూజ నిర్వహించారు. ఈ పూజలో కాలనీ మహిళలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. పూజలో వెన్నపురెడ్డి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న భక్తులు

రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి



రాజకీయ శిక్షణ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హన్మకొండ: ఎమ్మార్పీఎస్(టీఎస్) రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఆ సంఘం గ్రేటర్ అధ్యక్షుడు అర్షం అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం హన్మకొండ వడ్డేపల్లి కూడలిలో రాజకీయ శిక్షణ తరగతుల పోస్టర్లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ ఉపకులాల ప్రజలు ఆత్మగౌరవం, అభివృద్ధి, అధికారం దిశగా పయనించాలన్నారు. ఈ క్రమంలో ఈనెల 6, 7 తేదీల్లో నాగార్జునసాగర్‌లో నిర్వహించనున్న రాజకీయ శిక్షణ తరగతుల్లో ప్రజల్లోకి వెళ్లేందుకు మరింతగా దోహదపడుతాయన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా..

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని, డప్పు, చెప్పుకు రూ.2 వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 3న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయనున్నట్లు ఎమ్మార్పీఎస్(టీఎస్) గ్రేటర్ వరంగల్ కమిటీ అధ్యక్షుడు అర్షం అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి విజయ్‌కుమార్ తెలిపారు. ధర్నానకు మాదిగలు, మాదిగ ఉపకులాలకు చెందిన వారు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ జిల్లా సలహాదారుడు టి.యేబు, నాయకులు రాజేష్‌ఖన్నా, టి.మధు, టి.ప్రశాంత్, పవన్, విజయ్ ఉన్నారు.

శ్రీభద్రకాళి వేదపాఠశాలలో ముగిసిన ధర్మశాస్త్రసభలు

ముగిసిన ధర్మశాస్త్ర సభలు

హన్మకొండ కల్చరల్: వరంగల్‌లోని భద్రకాళి సాంగవేద ఆగమ సంస్కృత పాఠశాలలో గత రెండు రోజులుగా డాక్టర్ మార్తి వెంకటరామశాస్త్రి ఆధ్వర్యంలో జరిగిన విద్యావారధి మార్తి కోదండపాణిశాస్త్రి స్మారక ధర్మశాస్త్ర సభలు మంగళవారం రాత్రి ముగిశాయి. సోమవారం విద్యావేత్త డాక్టర్ చుక్కా రామయ్య జ్యోతిప్రజ్వలన చేసి సభలను ప్రారంభించారు. దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత, వేదపాఠశాల అధ్యాపకులు తాతాభట్ల నర్సింహమూర్తి, లోక్‌సత్తా కన్వీనర్ పర్చా కోదండరామారావు, డాక్టర్ అంజనీదేవి, భద్రకాళి దేవాలయ ప్రధానార్చకులు శేషు, పురోహితులు తాండ్ర నాగేంద్ర శర్మ, దెందుకూరి నారాయణ, యజ్ఞ ఘనాపాటి, దెందుకూరి వెంకటేశ్వరసోమయాజులు, ఎస్వీ యూనివర్సిటీ ఆచార్యులు గోలి సుబ్రమణ్యశర్మ, ముష్టి వెంకట నాగ పవన్‌కుమార్‌శర్మ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. దక్షిణ మధ్య రైల్వే రిటైర్డ్ జనరల్ మేనేజర్ డాక్టర్ మార్తి వెంకటరామశాస్త్రి సంకలనం చేసిన ధర్మనిర్ణయ సంగ్రహ గ్రంధాన్ని భద్రకాళి శేషు ఆవిష్కరించారు. వైదిక ఆగమణ చక్రవర్తి యెల్లంభట్ల సీతారామశాస్త్రి, తాండ్ర పిచ్చయ్యశాస్త్రిని ఘనంగా సత్కరించి కోదండపాణి శాస్త్రి స్మారక జీవితసాఫల్య పురస్కారాన్ని అందజేశారు.

న్యూస్ బాక్స్

రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జిని కలిసిన శ్రీహరి

వరంగల్: కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి ఆర్‌సీ.కుంతియాతో పాటు పీసీసీ నేతలు పొన్నాల లక్ష్మయ్య, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, బట్టి విక్రమార్క తదితర నేతలను గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి మంగళవారం గాంధీభవన్‌లో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ అర్బన్ మైనార్టీ, బీసీ సెల్ నేతలు అయూబ్, శ్రీనివాస్, రహత్ పర్వానా, సదానందం, విజయ్, నవీన్‌నాయక్, వినోద్‌కుమార్ ఉన్నారు.

'టీఆర్‌ఎస్‌దే గెలుపు'

హన్మకొండ: 44వ డివిజన్ ఉప ఎన్నికల్లో టీఆర్‌ఎస్ అభ్యర్థి విజయం సాధిస్తారని ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం హన్మకొండ శ్రీనగర్‌కాలనీలో ఎమ్మెల్యే, రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డి, రాష్ట్ర మహిళ ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ గుండు సుధారాణి, టీఆర్‌ఎస్ అభ్యర్థిని అనిశెట్టి సరిత ఇంటింటి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. టీఆర్‌ఎస్ అభ్యర్థి అనిశెట్టి రజిత భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

ద్విచక్రవాహనం చోరీ

కాజీపేట అర్బన్: నగరంలో ఓ ద్విచక్రవావహనం చోరీకి గురైంది. ఈ సంఘటన సుబేదారి ఆర్ట్స్ సైన్స్ కళాశాల ఎదుట మంగళవారం చోటుచేసుకుంది. సుబేదారి ఎస్సై గంద్రాతి సతీష్ కథనం ప్రకారం.. వరంగల్ ఎల్లమ్మబజార్‌కు చెందిన ఓడపల్లి సంతోష్ కృష్ణ సొంత పనుల నిమిత్తం ఆర్ట్స్ సైన్స్ కళాశాల వద్దకు చేరుకుని కళాశాల ఎదుట హీరోహోండా ఫ్యాషన్ ద్విచక్ర వాహనాన్ని పార్క్ చేసి వెళ్లాడు. తిరిగి వచ్చి చూసేసరికి వాహనం కనిపించలేదు. బాధితుడు సంతోష్‌కృష్ణ ఫిర్యాదు మేరకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లోకల్ వాయిస్

గుంతలు పూడ్చాలి



హసన్‌పర్తి: మిషన్ భగీరథ పథకం కింద తీసిన గుంతలను పూడ్చాలి. హసన్‌పర్తి బస్టాండ్ వద్ద తీసి వదిలిపెట్టిన కందకం ప్రమాదకరంగా మారింది. ప్రయాణికులు అదుపు తప్పి అందులో పడుతున్నారు.

- డాక్టర్ అజిత్‌కుమార్, హసన్‌పర్తి

ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలి



మిషన్ భగీరథ పథకం కింద తీసి కందకాల వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. వాహన చోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. నెల దాటినా ఈవిషయాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు.

- వెంకట్‌రెడ్డి, హసన్‌పర్తి

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల

సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

ΔPQB, ΔCDBల్లో $\angle B = \angle B$ (ఉమ్మడి కోణం)

$\angle BQP = \angle BDC = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

$\Delta PQB \sim \Delta CDB$ అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

$\Delta PQD \sim \Delta ABD$

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$


$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ గమనిక: ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.



2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?
3. ΔABCలో DE||BC, AD= $4x$–3, AE=$8x$–7, BD= $3x$–1, CE= $5x$–3 అయితే x విలువ కనుగొనండి.
4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.



5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)


'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'

లంబకోణ త్రిభుజం ΔABCలో

$\angle B = 90^0$ అయితే..


$(AC)^2 = (AB)^2+(BC)^2$



మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..

దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.

నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.

పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం AC = x మీ. అనుకుంటే..

పటం నుంచి AE = 24 మీ.,

CE = CD–DE =12 – 5 = 7 మీ.


లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం

$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$

$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$

$\therefore$ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.





జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి

$(AQ)^2=(AC)^2 + (QC)^2$,

$(BP)^2 = (BC)^2 + (CP)^2$


$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2] + [(BC)^2+ (CP)^2] =$

$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$

$= AB^2 + PQ^2$

($\because$ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$, $PQ^2= PC^2+ QC^2$)

3.



పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..

$(AC)^2+(BD)^2 =$

$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$

రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి

$(AC)^2+(BD)^2=$

$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$

$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$


$\Rightarrow 576+100 = 4(AB)^2$

$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$

$\therefore AB = 13$ సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీచిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. ($\because 13^2 = 5^2 +12^2$)



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ., AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.

13 సెం.మీ. పొడవున్న భుజానికి



గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.

ΔABC వైశాల్యం$= \frac{1}{2}$ భూమి × ఎత్తు

$= \frac{1}{2} \times BC \times AC = \frac{1}{2} \times 5 \times 12 = 30cm^2$


ΔABC వైశాల్యం$= \frac{1}{2}$ భూమి×ఎత్తు

$= \frac{1}{2} \times AB \times CD = \frac{1}{2} \times 13 \times p$


$\Rightarrow \frac{1}{2} \times 13 \times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$

= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి
i) pc= ab,
ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.
7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. 2√a సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?
9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad





AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.

Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.

Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: *(AP TET - 2015)*

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3)
Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.


Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive

8.


Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.


కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



రుణ పరిమితి ఖరారు

పెరిగిన రుణ వితరణ

- వరికి ఎకరాకు రూ.34 వేలు
- పత్తికి రూ.35 వేలు
- పసుపునకు రూ.60,500
- మిరపకు రూ.66 వేలు

హన్మకొండ: పంటల వారీగా ఇచ్చే రుణాల పరిమితిని జిల్లా సాంకేతిక కమిటీ ఖరారు చేసింది. ఏటా పంటల వారీగా పెట్టుబడులు అంచనా వేసి జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ ఏయే పంటలకు ఎంత మొత్తంలో రుణాలు ఇవ్వాలో నిర్ధారిస్తుంది. కాగా 2018–2019 ఆర్థిక సంవత్సరానికి జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ పంట రుణ పరిమితిని ఖరారు చేసింది. వచ్చే ఖరీఫ్, రబీలో బ్యాంకులు ఈ మేరకు పంట రుణాలను చెల్లించాల్సి ఉంటుంది. రైతులు తాము పండించే పంటలకు సరిపడా రుణాలివ్వాలన్నదే దీని ఉద్దేశం. ఒక్కో పంటకు విత్తనాలు, ఎరువులు, దుక్కులు చేయడం, విత్తనాలు వేయడం, కలుపు తీయడం, పంట చేతికి తీసుకోవడం వరకు రైతుకు ఎంత మేర ఖర్చులు అవుతాయో లెక్కించి తదనుగుణంగా పంట రుణ పరిమితిని నిర్ధారిస్తారు. ఈ లెక్కన వరికి ఎకరాకు రూ.34 వేలు, పత్తికి రూ.35 వేలు, పసుపునకు రూ.60,500, మిరపకు రూ.66 వేలు రుణ పరిమితిని నిర్ధారించారు.

సాగు ఖర్చు ఆధారంగా రుణ పరిమితి



సాగు ఖర్చు ఆధారంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను ఖరారు చేస్తాం. వ్యవసాయ అధికారులు, ఆదర్శ రైతులు అందించే సాగు ఖర్చులు, పెట్టుబడుల వివరాల ఆధారంగా ఏ పంటకు ఎంత మేరకు రుణాలు ఇవ్వాలనేది సాంకేతిక కమిటీ ఖరారు చేస్తుంది. సాంకేతిక కమిటీ నిర్ణయం మేరకు బ్యాంకులు పంట రుణాలు ఇస్తాయి.

– అంజయ్య, సీఈఓ, డీసీసీబీ

పంటల వారీగా చెల్లించాల్సిన రుణాలు.. (రూపాయల్లో)

పంట	2017-18	2018-19			
వరి	30,000	34,000	ఆముదం	17,000	17,000
జొన్న	16,000	17,000	మిరప	60,000	66,000
మొక్కజొన్న	30,000	33000	పత్తి	30,000	35,000
సజ్జలు	12,000	12,000	పసుపు	55,000	60,500
పెసర	14,000	14,000	అరటి	53000	53,000
కందులు	18,000	18,000	అరటి (టిష్యూ)	80,000	88,000
మినుములు	14,000	14,000	కూరగాయలు	30,000	33,000
శనగలు	20,000	20,000	పశుగ్రాసం	15,000	15,000
వేరుశనగ	23,000	25,300	సేంద్రియ కూరగాయలు	---	40,000
నువ్వులు	10,000	10,000	మల్బరి	---	50,000
పొద్దుతిరుగుడు	15,000	15,000	పూల పంటలు	---	37,000

కలెక్టరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు

కాజీపేట అర్బన్: వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ అమ్రపాలి కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు కోలా రాజేష్‌కుమార్, నాయకులు పుల్లూరు వేణుగోపాల్, రత్నవీరాచారి, రత్నాకర్‌రెడ్డి, శ్యాంసుందర్, భూక్యా రాము, కత్తి రమేష్, మధవరెడ్డి, పనికెల్ల రాజేష్, సోమయ్య, కిరణ్ రెడ్డి, సలీం, రాంకిషన్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ అమ్రపాలి

తెగ తాగేశారు..

- కొత్త సంవత్సర వేడుకల్లో మందుబాబుల జోరు
- ఉమ్మడి జిల్లాలో రూ.5.27 కోట్ల అమ్మకాలు
- రూ.2.22 కోట్ల విక్రయాలతో అర్బన్ జిల్లా టాప్

కాజీపేట అర్బన్: నూతన సంవత్సర వేడుకల్లో మందుబాబులు రెచ్చిపోయారు. ఎక్సైజ్ శాఖ ప్రాథమిక లెక్కల ప్రకారం డిసెంబర్ 31న ఉమ్మడి వరంగల్‌లో రూ.5.27కోట్ల విలువైన మద్యాన్ని తాగేశారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఖజానాకు మద్యం కిక్ అందించారు. కాగా రూ.2.22 కోట్ల మద్యం విక్రయాలతో ఉమ్మడి జిల్లాలో అర్బన్ జిల్లా టాప్‌లో నిలిచింది. అడుగడుగునా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టినా, అర్ధరాత్రి 12 గంటల తర్వాత ఇంటికే పరిమితం కావాలని పోలీసులు ఆదేశాలిచ్చినా మద్యం జోరు ఏమాత్రం తగ్గకపోవడం విశేషం.

ఉమ్మడి జిల్లాలో మద్యం విక్రయాలు

వరంగల్ అర్బన్ జిల్లా	రూ.2.22 కోట్లు
వరంగల్ రూరల్	రూ.6.24 లక్షలు
జనగామ	రూ.1.19 కోట్లు
మహబూబాబాద్	రూ.49 లక్షలు
జయశంకర్‌భూపాలపల్లి	రూ.72 లక్షలు

ఎన్నికల నిబంధనలు అతిక్రమించొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ వెంకట్‌రెడ్డి

- సమస్యాత్మక కాలనీలపై ప్రత్యేక దృష్టి
- రౌడీషీటర్ల బైండోవర్
- సమావేశంలో డీసీపీ వెంకట్‌రెడ్డి

వరంగల్ క్రైం: నగరంలోని 44 డివిజన్‌కు జరుగుతున్న ఉప ఎన్నికల్లో ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సెంట్రల్ జోన్ డీసీపీ బండారు వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం హన్మకొండ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ ఎన్నికల్లో పాల్గొనే పార్టీల నేతలు నియమాలు పాటించాలన్నారు. ఎన్నికల సందర్భంగా నయీంనగర్, పోచమ్మకుంట, హనుమాన్‌నగర్, బొక్కలగడ్డ, విద్యారణ్యపురి, ఓల్డ్ ఆర్‌టీఓ కార్యాలయం తదితర ప్రాంతాల్లోని ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని ఆయన కోరారు. హనుమాన్‌నగర్, పోచమ్మకుంట ప్రాంతాలను అత్యంత సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించినట్లు పేర్కొన్నారు.

లైసెన్సు తుపాకులు వెనక్కి..

గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలో 140 లైసెన్సు కలిగిన తుపాకులు ఉన్నాయని, సీపీ ఆదేశాల మేరకు వీటిని వెనక్కి తీసుకుంటున్నట్లు డీసీపీ తెలిపారు. 213 మంది రౌడీషీటర్లు ఉండగా అందులో సుమరు 44 మంది రౌడీషీటర్లును బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. మిగిలినవారిని ఒకటి రెండు రోజుల్లో బైండోవర్ చేస్తామని పేర్కొన్నారు. కొంతమంది రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంటుంది, ఇప్పటికే షాడో బృందాలు తిరుగుతున్నాయని వివరించారు.

తొమ్మిది పోలింగ్ కేంద్రాలు

నయీంనగర్‌లోని తేజస్వీ పాఠశాల బ్లాక్ 1లో 3, బ్లాక్ –2 లో 4, ఏకశిల కళాశాలలో 2 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు డీసీపీ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల లోపు ఎలాంటి ప్రచారం కానీ. వాహనాలు కానీ రావద్దని సూచించారు. సమావేశంలో ఏసీపీ జి.రాజేంద్రప్రసాద్, ఇన్‌స్పెక్టర్లు ఎ.సంపత్‌కుమార్, సి.సతీష్‌బాబు, ఎస్సైలు శ్రీనివాస్, వెంకట్రాం తదితరులు పాల్గొన్నారు.

శ్వేతార్కలో చిత్రాన్న పూజ

కాజీపేట: కాజీపేట శ్రీశ్వేతార్క మూలగణపతి దేవాలయంలో మంగళవారం రాత్రి ఘనంగా రుచికర చిత్రాన్న పూజను నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపకుడు ఐనవోలు అనంతమల్లయ్యశర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తెచ్చిన 2028 కిలోల పులిహోరను స్వామివారికి మహా నైవేద్యంగా సమర్పించారు. అన్నపూర్ణాదేవి, పొష్యలక్ష్మీదేవికి పూజలు నిర్వహించారు. చిత్రాన్నానికి పూలతో ప్రత్యేక అలంకారం చేశారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఐనవోలు వెంకటేశ్వర్లుశర్మ స్వామి వారికి శేషవస్త్రాలను అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు రాధాకృష్ణశర్మ గణపతి హోమం జరిపించారు. పట్టణ ప్రముఖులు సాయికృష్ణశర్మ, కార్పొరేటర్ జక్కుల రమ, మహతి, కల్యాణి పాల్గొన్నారు.



GREATER WARANGAL

సాక్షి గ్రేటర్ వరంగల్ I

బుధవారం 3-1-2018 W

సైరన్ మోత..



- ఇష్టారాజ్యంగా వాహనాలకు ఏర్పాటు
- నగరంలో అడుగడుగునా విపరీత శబ్దాలు

వరంగల్ క్రైం: నగరంలో ఎక్కడ చూసినా వాహనాల సైరన్ మోతలతో దద్దరిల్లుతోంది. విపరీతమైన శబ్దాలు చేయొద్దని పార్లమెంట్‌లో చట్టం చేసినా పాలకులు పటించుకోవడం లేదు. బుగ్గ కార్లతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని, ఆ సంస్కృతికి చరమగీతం పాడాలని ప్రధాని పిలుపునిచ్చానా ఆ మాటలు ఎవరి చెవికెక్కడం లేదు. బుగ్గ కార్లు కనుమరుగైనా.. వీఐపీల కార్ల నుంచి సైరన్లు మాత్రం ఆగడం లేదు. చోటామోటా నాయకులు, ప్రజాప్రతినిధులు, పోలీసులు ఎవరికి వారు ఇష్టారీతిలో సైరన్లను వాడుతున్నారు. దీంతో రోడ్డుపై వెళ్తున్న ఇతర వాహనదారులు ఈ సైరన్లు విని ఉలిక్కిపడుతున్నారు. పక్కకు తప్పుకుని చూస్తే అది పోలీసు వాహనం కాదు, అలాగని వీఐపీల వాహనమూ కాదు. చోటామోటా నేతలు సైతం వాహనాలకు సైరన్లు పెట్టుకుని దూసుకెళ్తున్నారు.

ఎమ్మెల్యేల వాహనాలకూ..

చట్టాలను గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులు వాటిని ఉల్లంఘిస్తుండడం గమనార్హం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలు, ఎంపీలు కొంతమంది వారి వాహనాలకు పోలీసు సైరన్‌ను ఏర్పాటు చేసుకుంటున్నారు. ట్రాఫిక్‌లో ఒక్క నిమిషాం వారి వాహనం ఆగితే చాలు సైరన్ మోగుతుంది. దీంతో అక్కడ ట్రాఫిక్ క్లియర్ అవుతుంది. నగరంలో కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీల ముఖ్య అనుచరుల వాహనాల్లో కూడా పోలీసు వాహనాల మాదిరి సైరన్ కనిపిస్తోంది.ఒక్కసారిగా పెద్ద శబ్దాలు వస్తుండడంతో జనం ఉలిక్కిపడి ప్రమాదాల బారిన పడుతున్నారు.

చట్టాలను అమలు చేయాల్సిన పోలీసు అధికారులు వాటిని ఉల్లాంఘిస్తున్నారు. ప్రజాప్రతినిధుల వాహనాలకు పోలీసు సైరన్ పెట్టుకుంటే చాలు ట్రాఫిక్‌ను క్లియర్ అవుతుంది. అయితే నిబంధనల ప్రకారం మంత్రి, లేదా ఆ స్థాయి నేతలకు మాత్రమే పోలీసు వాహనం సైరన్‌తో పైలెట్ నిర్వహించాలి. కానీ కొందరు పోలీసు అధికారులు నిబంధనలకు విరుద్ధంగా పోలీసు వాహానానికి సైరన్‌ను పెడుతున్నారు. ప్రజాప్రతినిధులకు రక్షణగా వెళ్లినప్పటికీ సైరన్ మాత్రం వినియోగించొద్దనే నిబంధన ఉన్నట్లు ఓ పోలీసు అధికారి చెప్పడం గమనార్హం. నిత్యం పోలీసు అధికారులు నిర్వహించే తనిఖీల సందర్భంగా పోలీస్ సైరన్లను తొలగించినా కొంత వరకు సమస్య పరిష్కరమయ్యే అవకాశం ఉంటుంది. అనాధికారికంగా సైరన్ వినియోగించే వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

నిబంధనలు బేఖాతరు..

అడుగడుగునా మోతలే..

కమిషనరేట్ పరిధిలోని సుదూర ప్రాంతాల్లో గల పోలీస్‌స్టేషన్లలో పనిచేస్తున్న కొంత మంది అధికారుల కుటుంబాలు నగరంలో నివాసం ఉంటున్నాయి. విధులు ముగించుకుని ఇంటికి వచ్చేటపుడు ఇంటి నుంచి పోలీస్‌స్టేషన్లకు వెళ్లే సమయాల్లో అధికారుల వాహనాలు సైరన్ మోతలు మోగిస్తున్నాయి. అలాగే, గ్రామీణ ప్రాంతంలో పనిచేసే పోలీసు అధికారులు.. నగర రోడ్లపై సైరన్ వాడడంపై తోటి పోలీసు అధికారులే విసిగిపోతున్నారు. నిబంధనల ప్రకారం విధి నిర్వహణలో తప్ప ఇతర సమయాల్లో సైరన్ వాడొద్దు. చోటామోటా నాయకుల వాహనాలకు సైరన్లు ఉన్నట్లు పోలీసుల తనిఖీల్లో గుర్తించినా చూసీచూడనట్లు వదిలేస్తున్నారు.

భద్రకాళి నాలా స్థలానికి ఎసరు

యథేచ్ఛగా మట్టితో పూడ్చుతున్న కబ్జాదారులు



నాలాను మట్టితో పూడ్చివేస్తున్న దృశ్యం

వరంగల్ అర్బన్: హంటర్ రోడ్డు ప్రాంతం వైపు భద్రకాళి చెరువు నాలా స్థలానికి కొందరు ఎసరు పెట్టారు. ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ ప్రహరీని ఆనుకొని ఉన్న స్థలాన్ని చదును చేశారు. ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తూ నాలాను క్రమేపీ పూడ్చుతున్నారు. ఈ వ్యవహారం మూడు రోజులుగా యథేచ్ఛగా సాగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వరంగల్ ప్రాంతంలో బొంది వాగు నాలా అత్యంత కీలకమైనది. రంగశాయిపేట బెస్తం చెరువు, ఉర్సు రంగసముద్రం చెరువు, న్యూ శ్యాంపేట చెరువుల మత్తడి వర్షం నీరు, అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని అన్నీ కాలనీల్లో నుంచి మురుగు నీరు.. బొంది వాగు ద్వారా పారుతోంది. 5.47 కిలోమిటర్ల పొడవు, వంద మీటర్ల వెడల్పుతో ఉన్న ఈ నాలా ప్రస్తుతం సగానికి కుంచించుకుపోయింది. అది కాస్తా మరింత అక్రమణదారుల చెరలోకి వెళ్లోంది. ఏటా వర్షాకాలంలో వరద ముంపుతో బొందివాగు జలమయమై హంటర్ రోడ్డు ప్రాంతమంతా నీట మునుగుతోంది. గాయిత్రీ దేవాలయ సమీపంలో భద్రకాళి బండ్‌ను ఆనుకుని నాలా ముందుకెళ్తోంది. అయితే నాలాను మట్టితో నింపుతున్న విషయాన్ని 'సాక్షి' టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ దృష్టికి తీసుకెళ్లింది. దీంతో ఆయన సిబ్బందితో కలిసి వెళ్లి..పనులను అడ్డుకున్నారు. నాలా హద్దులను ఖరారు చేసిన తర్వాతే మట్టి పోసుకోవాలని హెచ్చరించారు.

సమాచారం

కోచింగ్ కోసం దరఖాస్తుకు 7 వరకు గడువు

విద్యారణ్యపురి: ఈ విద్యాసంవత్సరం(2018–19)లో ఐఐటీ, జేఈఈ, మెడికల్, నీట్ ఎంసెట్, సీఏ సీపీటీ, క్లాట్‌లో కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 7వ తేదీ గడువు ఉందని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురకులాల రీజినల్ కోఆర్డినేటర్ ఎం.రమాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'డబ్లూడబ్లూడబ్లూ,టిఎస్‌డబ్లూఆర్‌ఈఐఎస్.తెలంగాణ గౌట్.ఇన్' వెబ్‌సైట్‌లో లాగిన్ అయి పూర్తి సమాచారం పొందిన తర్వాత ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు.

5న నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు

కాజీపేట అర్బన్: వరంగల్ అర్బన్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ సంయుక్తంగా ఈనెల 5వ తేదీన ఇంటర్వ్యూలకు ఆహ్వానం పలుకుతున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రాము మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్బన్ కలెక్టరేట్ ఆవరణలోని ప్రగతి భవన్‌లో బిగ్ బాస్కెట్ కంపెనీ పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన 19 నుంచి 35 సంవత్సరాల యువతకు డెలివరీ ఎగ్జిక్యూటివ్‌గా ఉపాధి కల్పించేందుకు ఇంటర్వ్యూలను నిర్వహిస్తోందని తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు బయోడేటా, అర్హత ధ్రువీకరణ పత్రాల జిరాక్స్‌లు, రేషన్‌కార్డు, ఆధార్, పాస్‌పోర్ట్ ఫొటోతో మాజరుకావాలని తెలిపారు.

నేడు రెడ్‌క్రాస్ ఎన్నికలు

కాజీపేట అర్బన్: హన్మకొండ సుబేదారిలో రెడ్‌క్రాస్ ఎన్నికలు బుధవారం జరగనున్నాయి. రెడ్‌క్రాస్ చైర్మన్, వైస్ చైర్మన్, కార్యదర్శులకు జరుగనున్న ఎన్నికల ప్రక్రియను మంగళవారం ఎన్నికల అధికారి, హన్మకొండ రెవెన్యూ డివిజన్ అధికారి కె.వెంకారెడ్డి, హన్మకొండ తహసీల్దార్ కిరణ్‌ప్రకాష్ పర్యవేక్షించారు. ఈసందర్భంగా రెడ్‌క్రాస్ భవనం, తలసేమియా సెంటర్‌ను వారు పరిశీలించారు. బుధవారం జరగనున్న ఎన్నికలకు చైర్మన్ పదవికి ఎం.నాగయ్య, పెద్ది వెంకటనారాయణగౌడ్, డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్, కార్యదర్శి పదవికి డాక్టర్ విజయలక్ష్మి, ఈవీ.శ్రీనివాస్‌రావు, కమిటి సభ్యుల పదవికి కె.సుధాకర్‌రెడ్డి, ఎం.నాగయ్య, పి.విజయ్‌చందర్‌రెడ్డి, బొమ్మినేని పాపిరెడ్డి, విజయలక్ష్మి, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, హరిప్రసాద్, పురుషోత్తం, జయశ్రీ నామినేషన్ దాఖలు చేశారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో సందడి



ఖిలా వరంగల్: కేక్ కట్ చేస్తున్న డీటీసీ శివలింగయ్య



హన్మకొండ చౌరస్తా: సీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న హోంగార్డులు

ఖిలా వరంగల్: నగరంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా కేక్‌లు కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వరంగల్ ఉప రవాణాశాఖ కార్యాలయంలో సీనియర్ ఎంవీఐ కంచి వేణు ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా డీటీసీ శివలింగయ్య కేక్‌ను కట్ చేసి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏఓ వరలక్ష్మి, ఎంవీఐ రమేష్‌రాథోడ్, ఏఎంవీఐలు ఫహీమాసుల్తానా, శ్రవంతి, శాలిని, మాధవి, సిబ్బంది నరేందర్, సతీష్ రత్నసాయి చంద్ర, శ్రీహరి, స్వర్ణలత, హరిత, రాంచంద్రా రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో..

వరంగల్ సిటీ: వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో చైర్మన్ కొంపెల్లి ధర్మరాజు, కార్యదర్శి పాలెపాక నిర్మల సమక్షంతో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ తోట వేణుమాధవ్, వేముల వెంకటేశ్వర్లు, జన్ను భాస్కర్, సాంబరాజు శివానందం, రాజే ందర్, శ్రీధర్, సృజన్, ఓని భాస్కర్, కనకశేఖర్, భూక్య వెంకన్న, రమేష్, లాషరీఫ్, నర్సింగరావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సీపీకి హోంగార్డుల శుభాకాంక్షలు

హన్మకొండ చౌరస్తా: సీపీ జి.సుధీర్‌బాబును హన్మకొండలోని ఆయన కార్యాలయంలో హోంగార్డులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హోంగార్డుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి తెలిపారు. కృపాకర్, శ్రీనివాస్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

'కుడా'లో..

కరీమాబాద్: కుడా కార్యాలయంలో మంగళవారం 'కుడా' చైర్మన్ మర్రి యాదవరెడ్డి ఆధ్వర్వర్యంలో కొత్త సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పీఓ అజిత్‌రెడ్డి, ఈఈ భీంరావు, సెక్రటరీ మురళీధర్‌రావు ఉన్నారు.

నిబద్ధతతో పని చేయాలి

హన్మకొండ: విద్యుత్ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు అన్నారు. మంగళవారం హన్మకొండ నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మన్ కందుల కృష్ణయ్య, ఎన్పీడీసీఎల్ ఫైనాన్స్ సీజీఎం వి.తిరుపతిరెడ్డి, ప్రాజెక్టు సీజీఎం మోహన్‌రావుతో పాటు, ఇతర అధికారులు, ఉద్యోగులు సీఎండీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు చిమ్మని రవీందర్, కె.గిరిధర్, డి.శ్రీనివాస్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.



వరంగల్ సిటీ: మార్కెట్‌లో కేక్ కట్ చేస్తున్న చైర్మన్, కార్యదర్శి, ఉద్యోగులు



కరీమాబాద్: మర్రి యాదవరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉద్యోగులు



హన్మకొండ: గోపాల్‌రావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న కృష్ణయ్య, తిరుపతిరెడ్డి, మోహన్‌రావు

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీసీసీ నేతలు

వరంగల్: కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను పీసీసీ నేతలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, షబ్బీర్ అలీ మంగళవారం గాంధీభవన్‌లో ఆవిష్కరించారు. కాగా కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన మహ్మద్ ఫర్హాఖాన్ మళ్లీ కాంగ్రెస్‌లో చేరగా ఉత్తమ్, షబ్బీర్‌అలీ కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, నాయకులు కట్ల శ్రీనివాస్‌రావు, రాజనాల శ్రీహరి, నమిండ్ల శ్రీనివాస్, జడ్సన్, పోలుమారి విజయ్, కూరతోట సదానందం, బంక సంపత్ పాల్గొన్నారు.

మైనారిటీ కమిషన్ వైస్‌చైర్మన్‌గా రాజారపు ప్రతాప్?



న్యూశాయంపేట: రాష్ట్ర మైనారిటీ కమిషన్ వైస్‌చైర్మన్‌గా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం పెద్దపెండ్యాలకు చెందిన రాజారపు ప్రతాప్‌ను ప్రభుత్వం నియమించనున్నట్లు సమాచారం. మంగళవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాటు మైనారిటీ కమిషన్‌ను ఏర్పాటుకు సన్నాహాకాలు చేస్తోంది. ఇందులో వరంగల్‌కు చెందిన రాజారపు ప్రతాప్‌కు వైస్‌చైర్మన్‌గా చోటు కల్పించినట్లు తెలుస్తోంది. జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన ఆయన గతంలో ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీలో జిల్లా స్థాయిలో పదవుల్లో చురుకుగా పనిచేశారు. 2012లో జరిగిన స్టేషన్‌ఘన్‌పూర్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం టీఆర్ఎస్‌లో చేరారు.

ఏపీజీవీబీ ఏటీఎం ప్రారంభం



ఏటీఎంను ప్రారంభిస్తున్న బ్యాంకు చైర్మన్ నర్సిరెడ్డి

రామన్నపేట: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు వరంగల్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో మండిబజార్‌లో తొలిసారి ఏటీఎం సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు బ్యాంకు చైర్మన్ వి.నర్సిరెడ్డి తెలిపారు. మంగళవారం ఏటీఎం ప్రారంభించిన అనంతరం ఆయన బ్యాంకు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ ఏటీఎం పనితీరును చూసి 100 బ్రాంచ్‌లలో మినీ ఏటీఎంలను ప్రారంభిస్తామని చెప్పారు. ఏపీజీవీబీ బ్యాంకు మొత్తం టర్నోవర్ రూ.27 వేల కోట్లు ఉందని, గతేడాదికి గాను రూ.350 కోట్ల లాభాన్ని ఆర్జించిందని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో సుమారు ఒక కోటిపైగా ఖాతాదారులు ఉన్నారని వివరించారు. ఏపీజీవీబీలో కేంద్ర ప్రభుత్వ వాటా 51 శాతం, ఎస్‌బీఐ వాటా 35 శాతం, రాష్ట్ర ప్రభుత్వ వాటా 15 కలిగి ఉందని పేర్కొన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలి



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కాసం నమఃశివాయ

వరంగల్: ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలని, సామాజిక సేవలో పాల్గొనాలని ప్రముఖ వ్యాపారవేత్త కాసం ఓంనమశివాయ అన్నారు. మంగళవారం శాంతినగర్‌లోని ఆయన స్వగృహంలో ఆర్యవైశ్య వాసవీమాత పరపతి సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరపతి సంఘం అధ్యక్షుడు ఇరుకుళ్ల రమేష్ మాట్లాడుతూ ఈనెల 7వ తేదిన సంఘంలోని మహిళా సభ్యులకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యాపారులు సత్యనారాయణ, బద్రి, పూర్ణచందర్, రమేష్, తోట నవీన్, వెంకటకృష్ణ, మాధవ్, రజనీకాంత్, రాజేంద్రప్రసాద్, శ్రీధర్, విశ్వప్రసాద్ పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీకుమార్‌కు సన్మానం

ఎంజీఎం: ప్రాంతీయ నేత్ర వైద్యశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీకుమార్ గెజిటెడ్ అధికారుల సంఘం వరంగల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికకావడం అభినందనీయమని సంఘం అధ్యక్షుడు జగన్మోహన్‌రావు అన్నారు. ఈ మేరకు మంగళవారం నేత్ర వైద్యశాలలో డాక్టర్ శ్రీకుమార్, ఎంజీఎం ఫార్మసీ సూపర్‌వైజర్ టీఎల్ఎన్.స్వామి, గెజిటెడ్ అధికారుల సంఘం బాధ్యులు శ్రీకుమార్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఈగ వెంకటేశ్వర్లు, హసనుద్దీన్, ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

కాజీపేట: విద్యార్థులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం అన్నారు. మంగళవారం సోమిడి శివారులోని తాళ్ల పద్మావతి ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు సీఎంఆర్ కంపెనీ సేల్స్ ఫోర్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఆరు రోజుల వర్క్‌షాపును ఆయన జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి రాజేష్, డైరెక్టర్ చైతన్య, వంశీ, ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్మయి, డీన్ డాక్టర్ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ దస్తూరితో మంచి ఫలితాలు

బాగా రాశాను..



ఒకటో తరగతి నుంచే మంచి హ్యాండ్ రైటింగ్ బాగుండాలని మా టీచర్లు నన్ను తీసుకొచ్చారు. ఎలా రాయాలో అర్థమైంది. ఇక ముందు బాగా రాస్తాను. **– ఆర్.వర్షితారెడ్డి, ఒకటో తరగతి, వండర్ కిడ్స్ స్కూల్**

మంచి గ్రేడ్ సాధిస్తా..



పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ జీపీఏ సాధించాలంటే మంచి హ్యాండ్ రైటింగ్ ఉండాలి. చాలా రోజులుగా ప్రాక్టీస్ చేస్తున్నా. ప్రస్తుత పోటీ పరీక్షల్లో బహుమతి సాధిస్తా. **– సమ్రీన్, పదో తరగతి శ్రీసాయి ట్యుటోరియల్స్**

పరీక్ష కొత్తగా ఉంది



సాక్షి మీడియా నిర్వహిస్తున్న హ్యాండ్ రైటింగ్ పరీక్ష కొత్తగా ఉంది. ఇచ్చిన ప్రశ్న, జవాబులను అదే రీతిలో అందంగా రాయడం బాగుంది. కొద్దిరోజుల్లో నా చేతిరాతను మార్చుకుంటా. **–ఎండీ.కలీల్, ఏడో తరగతి లర్నర్స్‌ల్యాండ్ హైస్కూల్**

అన్ని పరీక్షలకు హాజరవుతా..



'సాక్షి మీడియా' నిర్వహించే అన్ని పోటీ పరీక్షలకు హాజరవుతున్నాను. ఈ పరీక్షలతో ఎంతో నాలెడ్జ్ వస్తోంది. ఈసారి హ్యాండ్ రైటింగ్ టెస్ట్ చాలా బాగుంది. మంచి మార్కులు పొందాలంటే హ్యాండ్ రైటింగ్ బాగుండాలి. **– జి.మనోరమ, ఐదో తరగతి, లర్నర్స్‌ల్యాండ్ హైస్కూల్**



పరీక్షలను పర్యవేక్షిస్తున్న ప్రిన్సిపాల్, ఇన్‌చార్జి ప్రిన్సిపాళ్లు

- తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ మల్లేశం
- లర్నర్స్‌ల్యాండ్ స్కూల్‌లో సాక్షి మీడియా ఆధ్వర్యంలో హ్యాండ్ రైటింగ్ టెస్ట్
- పెద్ద సంఖ్యలో హాజరైన విద్యార్థులు

కాశిబుగ్గ: విద్యార్థుల దస్తూరితో వారి ప్రతిభను గుర్తించవచ్చని తాళ్ల పద్మావతి, లర్నర్స్‌ల్యాండ్ విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం అన్నారు. 'సాక్షి మీడియా' ఆధ్వర్యంలో స్కూల్ ఫెస్ట్‌లో భాగంగా మంగళవారం వరంగల్ ఎల్బీనగర్‌లోని లర్నర్స్ ల్యాండ్ హైస్కూల్‌లో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రీ ప్రైమరీ, ప్రైమరీ, ఉన్నత తరగతుల కేటగిరీల వారీగా హ్యాండ్ రైటింగ్ పోటీలు జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి, ఇన్‌చార్జి వరలక్ష్మి పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలకు వివిధ పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాళ్ల మల్లేశం హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి దస్తూరిని కలిగి ఉంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని అన్నారు. విద్యార్థుల కోసం సాక్షి మీడియా.. దశల వారీగా వివిధ రకాల పరీక్షలు నిర్వహించి బహుమతులను అందిస్తుండడం అభినందనీయమని తెలిపారు. ఉపాధ్యాయులు సమీరా సలీమ్, పీఈటీ తిరుమలరావు, అశ్రత్, పర్వీన్, రాజేష్, శ్రీలక్ష్మి, దీపక్, అనసూయ, షహీన్‌సుల్తానా పాల్గొన్నారు.

శ్రీలతకు డాక్టరేట్



శ్రీలత

కేయూ క్యాంపస్: కేయూ లా కళాశాల పరిశోధకురాలు ఎ.శ్రీలతకు యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. 'ఇంప్లిమెంటేషన్ ఆఫ్ లేబర్ వెల్ఫేర్ లెజిస్లేషన్స్ ఎ స్టడీ విత్ స్పెషల్ రెఫరెన్స్ టూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కరీంనగర్' అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి శ్రీలతకు డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి మహేందర్‌రెడ్డి తెలిపారు. కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ ఎంవీ.రంగారావు పర్యవేక్షణలో శ్రీలత తన పీహెచ్‌డీని పూర్తి చేశారు.

అరుణకు ఎంఫిల్



అరుణ

కేయూ క్యాంపస్: కేయూలోని పొలిటికల్ సైన్స్ విభాగంలో పరిశోధకురాలు సింగాపురం అరుణ కు ఎంఫిల్ డిగ్రీ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి మహేందర్‌రెడ్డి తెలిపారు. 'రోల్ ఆఫ్ పర్‌ఫార్మెన్స్ ఆఫ్ ఉమెన్ లీడర్స్ ఎట్ గ్రాస్ రూట్స్ లెవల్ – ఎ కేస్ స్టడీ ఆఫ్ స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్ వరంగల్ డిస్ట్రిక్ట్' అనే అంశంపై సిద్ధాంత గ్రంథం సమర్పించగా అరుణకు ఎంఫిల్ ప్రదానం చేశామని తెలిపారు. ప్రొఫెసర్ బి.సంజీవరెడ్డి పర్యవేక్షణలో అరుణ తన ఎంఫిల్ డిగ్రీ పూర్తి చేశారు.

డీఎంహెచ్‌ఓకు శుభాకాంక్షలు

కాజీపేట అర్బన్: డీఎంహెచ్ఓ లలితాకుమారిని అర్బన్ కలెక్టరేట్‌లో మంగళవారం ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ అధ్యక్షుడు కోలా రాజేష్‌కుమార్, టీజీఓ అధ్యక్షుడు ఎ.జగన్మోహన్‌రావు, పుల్లూరు వేణుగోపాల్ మధవరెడ్డి, హసదుద్దీన్, శ్యాంసుందర్, కత్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



హన్మకొండ: విద్యుత్ లైన్లకు మరమ్మతులు చేస్తున్నందున బుధవారం వరంగల్, కాజీపేటలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ అర్బన్ డీఈఈ సామ్యానాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరంగల్‌లోని రంగశాయిపేట, కుమ్మరివాడ, కరీమాబాద్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. కాజీపేటలోని సిద్ధార్థనగర్ ప్రాంతంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

నేడు ఆకాశవాణిలో ప్రగతి పథం

కాజీపేట అర్బన్: వరంగల్ ఆకాశవాణి కేంద్రంలో బుధవారం ప్రగతి పథం శీర్షికలో ఐసీడీఎస్ మహబూబాబాద్ జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత పాల్గొన్ననున్నట్లు ఆకాశవాణి కేంద్ర సహాయ సంచాలకులు ఎంవీ.వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అమలవుతున్న మహిళా, శిశు సంక్షేమ పథకాలపై జిల్లా అధికారి సమాధానాలు చెబుతారని, లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి 0870–2432566, 2432588 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

భద్రకాళి సన్నిధిలో ఐజీ నాగిరెడ్డి



అమ్మవారి సన్నిధిలో నాగిరెడ్డి దంపతులు

హన్మకొండ కల్చరల్: వరంగల్‌లోని భద్రకాళి దేవాలయాన్ని మంగళవారం ఐజీ నాగిరెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా సందర్శించి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు వారికి పట్టుబట్టలు సమర్పించి ఆశీర్వదించారు. ఆయన వెంట ఏసీపీలు ఆర్. ప్రభాకర్‌రావు, మురళీధర్, సీఐ రవికుమార్ తదితరులు ఉన్నారు.

వరంగల్ వాసవీ క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం



కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్న గుండా ప్రకాష్‌రావు, క్లబ్ సభ్యులు

వరంగల్ చౌరస్తా: వరంగల్ వాసవీ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం పిన్నా వారి వీధిలోని వాసవీ భవన్‌లో సోమవారం రాత్రి జరిగింది. వాసవీ క్లబ్ గవర్నర్ గుండా ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు నూతి వెంకటరమణమూర్తి హాజరై మాట్లాడారు. సేవా కార్యక్రమాలతో సమాజంలో గుర్తింపు తేవాలని కోరారు. ఈ సందర్భంగా గవర్నర్ గుండా ప్రకాష్‌రావు నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించి రూ.5లక్షల విరాళాన్ని అందజేశారు. అనంతరం పేద మహిళలకు కుట్టుమిషన్లు, ఇతర సామగ్రి, విద్యార్థులకు నోట్‌పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు అయిత గోపీనాథ్, గుమ్మడవెల్లి సత్యనారాయణరావు, ఝలిశాల ఆనంద్‌కుమార్, జూలూరి కృష్ణమూర్తి, గాదె వాసుదేవులు, చకిలం వెంకటేశ్వర్లు, ఇరుకుల్ల పాపారావు, మల్యాల వీరమల్లయ్య, టి.వాసుదేవులు, రవ్వా గీత, సీతారం, విజయ్‌కుమార్, తోట నర్సయ్య లింగం, విజయ్‌కుమార్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ నూతన కార్యవర్గం ఇదే..

వరంగల్ వాసవీ క్లబ్ నూతన అధ్యక్షుడిగా మానేపల్లి సుధాకర్, కార్యదర్శిగా తాటికొండ సత్యనారాయణ, కోశాధికారి తాటికొండ సత్యనారాయణను బాధ్యతలు చేపట్టారు. అలాగే నూతనంగా వాసవీ క్లబ్ అభ్యుదయ క్లబ్‌ను ఏర్పాటు చేశారు. క్లబ్ అధ్యక్షుడిగా పల్లెర్ల విద్యాసాగర్, కార్యదర్శిగా తల్లాడి వెంకటేశ్వర్లు, కోశాధికారి అకెనపల్లి రాకేష్ తదితరులను ఎంపిక చేశారు.

ఖేల్

'ఎల్టా' పరీక్షలో 'తేజస్వీ' విద్యార్థులకు ర్యాంకులు



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో చైర్మన్ జెన్నారెడ్డి

హన్మకొండ: ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోషియేషన్ (ఎల్టా) విజయవాడ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన ఇంగ్లిష్ ప్రొఫిషియన్సీ టెస్ట్, జనరల్ నాలెడ్జ్ పరీక్షలో నయీంనగర్‌లోని తేజస్వీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన బి.సోహాన్, పి.రిషిత్ పటేల్, డి.సాయి శ్రీజ, జె.సిద్ధార్థ్‌రాథోడ్, టి.సుదీక్ష, రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించారని తేజస్వీ పాఠశాల చైర్మన్ ఆర్.జెన్నారెడ్డి తెలిపారు. ఆయేషా సిద్ధికి, బి.రాహుల్, యు.అశిష్‌రాణా రాష్ట్ర స్థాయి రెండో ర్యాంకు, ఎ.ధనుష్, కె.మన్విత, ఆర్.సాయిరాజ్ రాష్ట్ర స్థాయి మూడో ర్యాంకు సాధించినట్లు వివరించారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థులను జెన్నారెడ్డి అభినందించారు.

స్విమ్మింగ్ పోటీల్లో 'ఆర్యభట్ట' విద్యార్థుల ప్రతిభ

విద్యారణ్యపురి: కరీంనగర్‌లో డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ చాంపియన్ పోటీల్లో హన్మకొండలోని ఆర్యభట్ట కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు బహుమతులు పొందారు. ఈ పోటీల్లో ఎన్.వినయ్(పదో తరగతి) 400 మీటర్ల దూరం మెడ్లె రిలేలో 5 నిమిషాల 28 సెకన్లలో చేరుకుని సిల్వర్ మెడల్ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ నరేష్‌చంద్రభారత్, ప్రిన్సిపాల్ సరళాదేవి తెలిపారు. మంగళవారం వినయ్‌ను వారు అభినందించారు.

నియామకం

బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సురేష్



కాజీపేట: బీసీ సంక్షేమ సంఘం యూత్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నాగపురి సురేష్‌ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు జజుల శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం ఆదేశాలను జారీ చేశారు. సురేష్ మాట్లాడుతూ సంఘం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అంకితభావంతో పని చేస్తానని, తనకు పదవి రావడానికి సహకరించిన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉప్పలయ్య..



న్యూశాయంపేట: తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల హక్కుల సాధికారత సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొడిపాల ఉప్పలయ్యను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు సారయ్య తెలిపారు. ఈ మేరకు నియామకపత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు ఉప్పలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

క్రిస్టియన్ మైనార్టీ వింగ్ జిల్లా అధ్యక్షుడిగా ఇమ్మాన్యుయేల్..



హన్మకొండ: తెలంగాణ సోషల్ సర్వీస్ (టీఎస్ఎస్) క్రిస్టియన్ మైనార్టీ వింగ్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా దైద ఇమ్మాన్యుయేల్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి సత్యనారాయణ గుప్త ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని జారీ చేశారు.

సేవ దృక్పథం అలవర్చుకోవాలి..

- ఎన్ఎస్ఎస్ క్యాంపులో 'కుడ' చైర్మన్ యాదవరెడ్డి
- కాకతీయులు చరిత్రను చాటి చెప్పాలని సూచన
- మధ్యకోటలో 8 వరకు ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం



ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో కుడా చైర్మన్ మర్రియాదవరెడ్డి

ఖిలా వరంగల్: విద్యార్థులు సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలని 'కుడ' చైర్మన్ మర్రి యాదవరెడ్డి అన్నారు. మంగళవారం ఖిలా వరంగల్ మధ్యకోటలోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎస్సార్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ క్యాంప్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్పొరేటర్ బైరబోయిన దామోదర్ యాదవ్‌తో కలిసి యాదవరెడ్డి క్యాంపును ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు వలంటీర్లకు పలు సూచనలు చేశారు. ఖిలాలో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఎస్సార్ కళాశాల ప్రిన్సిపాల్ సీతారాంరెడ్డి మాట్లాడుతూ మంగళవారం నుంచి ఈనెల 8 వరకు ఎన్ఎస్ఎస్ క్యాంప్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం డాక్టర్ ఎల్.వెంకట్రాంరెడ్డి, ఆర్య బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం పిన్నింటి ప్రకాశ్‌రావు, ఉపాధ్యాయులు పూర్ణచందర్, సత్యం, ప్రసాద్, రవీందర్, కొప్పుల రవీందర్, ఎస్సార్ కళాశాల సిబ్బంది వెంకటస్వామి, రవీందర్, కమలాకర్ పాల్గొన్నారు.

ఉప ఎన్నికలో పోటాపోటీగా ప్రచారం

- అభ్యర్థుల తరఫున పార్టీ నేతల కాంపెయిన్

హన్మకొండ: మహానగరపాలక సంస్థలోని 44వ డివిజన్ ఉపఎన్నిక బరిలో ఇద్దరే అభ్యర్థులు ఉండడంతో నువ్వా నేనా అన్నట్లుగా ప్రచారం సాగుతోంది. ఈనెల 9న పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో గెలుపునకు రెండు పార్టీల అభ్యర్థులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. బీజేపీ అభ్యర్థిగా ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్‌రెడ్డి బరిలో ఉండగా, టీఆర్ఎస్ పార్టీ దివంగత కార్పొరేటర్ అనిశెట్టి మురళీమనోహర్ సతీమణి అనిశెట్టి సరితను పోటీలో నిలిపారు. కాంగ్రెస్ నామినేషన్ వేయకుండానే పోటీలో నుంచి తప్పుకోగా, టీడీపీ ఎన్నికకు దూరంగా ఉంది. స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో.. కొలను సంతోష్‌రెడ్డి, అనిశెట్టి సరిత మధ్య పోటీ నెలకొంది. కాగా బీజేపీ అభ్యర్థి గెలుపునకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్తినేని ధర్మారావు, డాక్టర్ టి.రాజేశ్వర్‌రావు, పార్టీ జిల్లా ఇన్‌చార్జి మీసాల చంద్రయ్య, వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, సీనియర్ నాయకులు చందుపట్ల కీర్తిరెడ్డి, గంగ్రతి యాదగిరి, రావుల కిషన్, రావు అమరేందర్‌రెడ్డితో పాటు నాయకులు ప్రచారం చేస్తున్నారు. టీఆర్ఎస్ అభ్యర్థి సరిత తరఫున ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్, మేయర్ నరేందర్, టీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు గుండు సుధారాణి, రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, ఐసీడీఎస్ మహిళ ఆర్గనైజర్ కమరున్నీసాబేగం, కార్పొరేటర్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు. వరంగల్ ఎంపీ దయాకర్ ప్రచారం నిర్వహించారు. దీంతో పోటీ రసవత్తరంగా మారింది.

డంపింగ్ యార్డు సమస్య పరిష్కరిస్తా

- మేయర్ నన్నపునేని నరేందర్



డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న మేయర్, ఎమ్మెల్యే రమేష్

మడికొండ: మడికొండ డంపింగ్ యార్డు సమస్య పరిష్కరిస్తానని గ్రేటర్ మేయర్ నన్నపునేని నరేందర్ హామీ ఇచ్చారు. మంగళవారం మడికొండలోని డంపింగ్ యార్డును వర్ధన్నపేట ఎమ్మెల్యే రమేష్‌తో కలిసి సందర్శించారు. డంపింగ్ యార్డు నుంచి వచ్చే పొగతో ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు మేయర్‌కు వివరించారు. డంపింగ్ యార్డుతో వడ్డేపల్లి రిజర్వాయర్ నీరు కలిషితమవుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇక్కడ డంపింగ్ యార్డును ఏర్పాటు చేయడం చారిత్రక తప్పిదమని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఇక్కడకు వచ్చే చెత్త ట్రాక్టర్లను వారం, పది రోజుల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తామన్నారు. అక్కడ కుడా ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు శాస్త్రీయ పద్ధతిలో, అధునాతన టెక్నాలజీతో రీసైక్లింగ్ చేస్తామని పేర్కొన్నారు. ఒకటి రెండు రోజుల్లో బెంగళూరుకు చెందిన ప్రొఫెసర్ శ్రీనివాసాచారి డంపింగ్ యార్డును పరిశీలిస్తారని, ఆయన సూచనల మేరకు ఇక్కడ ఉన్న చెత్తను ఉపయోగిస్తామన్నారు. అలాగే ఒక నిపుణుల కమిటీ సైతం వస్తుందని వారి సూచనల మేరకు చెత్తను ఎరువుగా తయారు చేసి దానిపై మొక్కలను నాటి ఒక ఉద్యాన వనంగా మారుస్తామని తెలిపారు. ఆయన వెంట కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, మాజీ సర్పంచ్ రాధికారెడ్డి, కొమురయ్య, పల్లపు నర్సింగరావు, రాజేందర్, నాతి రవీందర్, తాడురి మోహన్, అల్లం శ్రీనివాస్, లింగం చరణ్‌రెడ్డి, పెండ్లి కృష్ణమూర్తి, పేపర్ రవి, రాసమల్ల వెంకటస్వామి, ఉన్నారు.

గ్రేటర్ నూతన భవనాన్ని పరిశీలించిన మేయర్

వరంగల్ అర్బన్: జీడబ్ల్యూఎంసీ కార్యాలయంలో నిర్మాణంలో ఉన్న భవనాన్ని మేయర్ నన్నపునేని నరేందర్ ఇంజినీర్లతో కలిసి పరిశీలించారు. మేయర్, డిప్యూటీ మేయర్, ప్రతిపక్ష నేతలు, కార్పొరేటర్లకు, కౌన్సిల్ హాల్ తదితర చాంబర్లను ప్రత్యేకంగా నిర్మిస్తున్నారు. ఇంటీరియల్ డెకరేషన్ తదితర పనులపై అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మేయర్ ఇంజినీర్లను ఆదేశించారు. మేయర్ వెంట డిప్యూటీ మేయర్ ఖాజాసిరాజుద్దీన్, ఎస్ఈ శివరాజ్, ఈఈ లింగమూర్తి, డీఈ రవీందర్, ఏఈ సారంగం పాల్గొన్నారు.

వెండితెర తెలుగు /హిందీ/ఇంగ్లీష్



తెలుగు :

ఎంసీఏ: వెంకట్రామ(వరంగల్–8702444344) 12.00, 3.00, 7.00, 10.00; రాధిక (వరంగల్–0870 6664566) 11.45, 3.00, 7.00, 10.00; అశోక (హన్మకొండ) 11.00, 2.00, 6.00, 9.00; శాంభవి (కాజీపేట 087025761 34),11.00, 2.00, 6.00, 9.00

(హిందీ) టైగర్ జిందాహై: జెమిని (వరంగల్–346218806), 12.00, 3.00, 7.00, 10.00,

ఒక్క క్షణం: అమృత (హన్మకొండ); 11.00, 2.00, 6.00, 9.00; దేవి (వరంగల్ – 0870 2420822), 12.00, 3.00, 7.00, 10.00

హలో: ఏషియన్ విజయ (హన్మకొండ); 11.00, 2.00, 6.00, 9.00; భవాని (కాజీపేట –08702576134) ,11.00, 2.00, 6.00, 9.00; జెమినీ మయూరి (వరంగల్– 93462 18806), 12.00, 3.00, 7.00, 10.00;

జవాన్: రామ్(వరంగల్ 9989415388), 11.45, 2.45, 6.45, 10.00;

2 కంట్రీస్: లక్ష్మణ్ (వరంగల్ – 989415388) 12.00, 3.00, 6.45, 9.45

మెడాక్స్ ఎస్–2: ప్రాజెక్ట్, 2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో, టైగర్ జిందాహై, ఎంసీఏ

ఏషియన్ సినిమాస్: జ్యామాంజి, ప్రాజెక్ట్, 2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో, టైగర్ జిందాహై, ఎంసీఏ

మునిసిపల్ ఉద్యోగుల మహాసభలు



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

వరంగల్ అర్బన్: హైదరాబాద్‌లో ఈనెల 6, 7తేదీల్లో మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర 2వ మహాసభలను నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ తెలిపారు. మంగళవారం గ్రేటర్ ప్రధాన కార్యాలయంలో జేఏసీ అధ్యక్షుడు గౌరీ శంకర్, ప్రధాన కార్యదర్శి గొల్కొండ శ్రీనివాస్‌తో కలిసి మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉప్పలయ్య, జన్ను ప్రకాశ్, పోశాల కుమార్, పాశం రవి, ఒరుగంటి జీవన్, సారయ్య,సింగారపు కృష్ణ రమేష్,బొట్ల రమేష్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

లారీ ఢీకొని వివాహిత మృతి

రామన్నపేట: నూతన సంవత్సర వేడుకల్లో జనవరి 1న సోమవారం రామన్నపేటకు చెందిన ఎంజాల తేజ(21) అనే పాలిటెక్నిక్ విద్యార్థి సెంట్రల్ జైల్ ఎదురుగా లారీ ప్రమాదంలో మృతి చెంది 24 గంటలు గడువక ముందే మంగళవారం పోతన రోడ్డులో జరిగిన లారీ ప్రమాదంలో మరో వివాహిత దుర్మరణం చెందింది. హంటర్ రోడ్డులోని బృందావనం కాలనీలో నివాసముంటున్న శ్రీరామోజు మధుసూదన్ తన భార్య రమతో హంటర్‌రోడ్డు నుంచి పోతన రోడ్డు మీదుగా ఎంజీఎం జంక్షన్ వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో పోతన రోడ్డులోని కృష్ణ మందిరం వద్ద వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొట్టడంతో రమ అక్కడికక్కడే మృతిచెందింది. మధుసూదన్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. మట్టెవాడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రమ మృతదేహం

చికిత్స పొందుతూ మహిళ మృతి

హన్మకొండ చౌరస్తా: హన్మకొండలోని మ్యాక్స్‌కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యంతోనే ఆ మహిళ చనిపోయిందని ఆరోపిస్తూ బంధువులు మంగళవారం సాయంత్రం ఆందోళన చేశారు. మృతురాలి భర్త శ్రీను తెలిపిన ప్రకారం.. హసన్‌పర్తి మండలం సిద్దాపురం గ్రామానికి చెందిన బైరగాని రజిత(28)కు బీపీ డౌన్ కావడంతో మంగళవారం ఉదయం 10 గంటలకు మ్యాక్స్‌కేర్ ఆస్పత్రికి తీసుకురాగా వైద్యులు ఐసీయూలో వైద్య సేవలు అందించారు. మధ్యాహ్నం 2.30 గంటలకు చనిపోగా, 4.30 గంటలకు తమకు తెలిపారని వాపోయాడు. విషయం తెలుసుకున్న హన్మకొండ పోలీసులు ఆస్పత్రికి వద్ద బందోబస్తు నిర్వహించారు.



రజిత(ఫైల్)

గీత కార్మికుడికి గాయాలు

కాజీపేట అర్బన్: కాజీపేట మండలంలోని కడిపికొండకు చెందిన రంగు మల్లయ్య ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి కిందపడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు రోజు మాదిరిగానే కల్లు తీసేందుకు తాటి చెట్టు ఎక్కిన మల్లయ్య ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారిపడడంతో తీవ్రంగా గాయపడ్డాడు.



ఉన్నదంటే ఉన్నది..!

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది ఎంజీఎం ఆస్పత్రిలోని పలు విభాగాల పరిస్థితి. కొన్ని విభాగాల్లో వైద్యులుంటే పరికరాలు ఉండవు. పరికరాలు ఉన్న విభాగంలో వైద్యులుండరు. ఈ పరిస్థితుల్లో రోగులకు పూర్తిస్థాయి వైద్య సేవలందండం లేదు. దీంతో కొంతమంది ప్రైవేట్ ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో మరికొంత మంది నామమాత్రపు వైద్య సేవలతోనే సరిపెట్టుకుంటున్నారు.

ఎంజీఎంలో నామమాత్రంగా ఫిజియోథెరపీ

- విభాగంలో సంవత్సరాలుగా చేపట్టని నియామకాలు
- కాంట్రాక్టు ఫిజియోథెరపిస్టులతో అందని మెరుగైన వైద్యం
- తుప్పుపడుతున్న లక్షల రూపాయల పరికరాలు

ఎంజీఎం:

ఎంజీఎం ఆస్పత్రిలోని ఫిజియోథెరపీ విభాగానికి ప్రభుత్వం 10 ఫిజియోథెరపిస్టు పోస్టులను మంజూరు చేసింది. కానీ, ఈ విభాగం ప్రారంభమైనప్పటి నుంచి ఒక రెగ్యులర్ ఫిజియోథెరపిస్టుతోపాటు మరో ఔట్‌సోర్సింగ్ ఫిజియోథెరపిస్టు మాత్రమే పనిచేస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఈ ఇద్దరు సిబ్బందే విభాగాన్ని నెట్టుకొస్తున్నారు. కాగా, రెగ్యులర్ ఫిజియోథెరసిస్టు సైతం నాలుగేళ్ల క్రితం ఉద్యోగ విరమణ చేశారు. దీంతో విభాగం మూతపడుతుందని గ్రహించిన అప్పటి పరిపాలనాధికారులు ఉద్యోగ విరమణ చేసిన ఫిజియోథెరపిస్టునే రెండేళ్లపాటు కాంట్రాక్టు పద్ధతిలో నియమించారు. అయితే ఈ ఒప్పందం సైతం రెండేళ్ల క్రితం ముగిసింది. అదే వైద్యుడిని కాంట్రాక్టు పద్ధతిలో యథావిధిగా కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు ఫిజియోథెరపీ విభాగంలో పూర్తిస్థాయిలో ఫిజియోథెరపిస్టులను ప్రభుత్వం నియమించకపోవడంతో ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలందడం లేదు. అంతేకాకుండా ఈ విభాగానికి కేటాయించిన రూ.40 లక్షల విలువగల పరికరాలు తుప్పు పట్టిపోతున్నాయి.

అధ్వానంగా వైద్య సేవలు

వివిధ ప్రమాదాల్లో గాయపడినవారు, పక్షవాతంతో అవస్థలు పడుతున్న వారు, నరాల బలహీనతతో ఇబ్బందులు పడుతున్న వారికి ఆయా విభాగాల వైద్యులు అందించే చికిత్స, ఔషధాలతోపాటు ఫిజియోథెరపీ వైద్యం కూడా కీలకమే. అయితే ఆస్పత్రిలో ఫిజియోథెరపిస్టుల లేమితో రోగులకు నామమాత్రపు చికిత్సలు చేస్తున్నారు. ఈ విభాగానికి ప్రతి రోజు 150 నుంచి 200 మంది రోగులు చికిత్సల కోసం వస్తుంటారు. ఈ ఇద్దరు ఫిజియోథెరపిస్టులతోపాటు ఫిజియోథెరపీ విద్యార్థులు వీరికి చికిత్స చేస్తున్నారు. అంతేకాకుండా విభాగంలో అన్ని పరికరాలను సైతం ఉపయోగించుకోలేక పోతున్నారు. ఉన్నదంటే ఉన్నది అనే చందంగా తయారైంది ఫిజియోథెరపీ విభాగం పరిస్థితి.


తుప్పు పట్టిన పరికరాలు

సదరం సర్టిఫికెట్ల మంజూరులో జాప్యం

ఎంజీఎం ఆస్పత్రిలో నిర్వహించే సదరం శిబిరాల్లో ఫిజియోథెరపీ విభాగం కీలకం. సర్టిఫికెట్ పొందే వికలాంగులు వికలాంగత్వం కలిగి ఉన్నారా లేదా అని ఫిజియోథెరపీ విభాగం నిర్ధారించాల్సి ఉంటుంది. ఫిజియోథెరపిస్టుల కొరతతో అసలు సర్టిఫికెట్ల మంజూరులో ఏమి జరుగుతుందో తెలియని దుస్థితి నెలకొంది. అంతేకాకుండా సిబ్బంది లేమితో వికలాంగులు ప్రదక్షిణ చేయాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి విభాగంలో సరిపడా సిబ్బందిని నియమించాలని రోగులు కోరుతున్నారు.

పనుల్లో జాప్యం వద్దు

- 15 లోగా పూర్తి చేయాలి
- అధికారులకు కలెక్టర్ మురళి ఆదేశం
- మహా జాతరపై మేడారంలో సమీక్ష


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మురళి

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర సమయం దగ్గరపడుతున్నందున అభివృద్ధి పనులను ఈనెల 15లోగా పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి అధికారులను ఆదేశించారు. జాతర అభివృద్ధి పనులపై ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏఏ శాఖల పనులు ఎంత శాతం పూర్తయ్యాయి, ఇంకా కావాల్సిన పనుల వివరాలపై శాఖల వారీగా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.

ఆర్‌డబ్ల్యూఎస్ పనుల్లో వేగం పెంచాలి

ఆర్‌డబ్ల్యూఎస్ పనుల్లో మరింత వేగం పెంచాలని కలెక్టర్ ఆ శాఖ అధికారులకు సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణ పనుల వివరాలను ఈఈ నిర్మలను అడిగారు. మరుగుదొడ్ల కోసం బేస్‌మెంట్లు నిర్మిస్తున్నారని చెప్పారు. కన్నెపల్లి సారలమ్మ గుడి వద్ద పాస్టిక్ రెడీమేడ్ ట్యాయిలెట్లను ఎందుకు నిర్మించలేదని కలెక్టర్ ప్రశ్నించారు. అడ్వాన్స్‌గా కొంత నగదు చెల్లిస్తే ఏర్పాటు చేస్తామన్నారని వివరించారు. ప్రత్యామ్నాయంగా సెమీ జీఐ షీట్స్ మరుగుదొడ్లు నిర్మిస్తామని ఆమె తెలిపారు. జాతరలో ఆర్‌డబ్ల్యూఎస్ పనులే చాలా ప్రధానమని, పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఫారెస్ట్ భూముల్లో అటవీ శాఖ అధికారులు మరుగుదొడ్లను నిర్మించడానికి అంగీకరించడం లేదని ఈఈ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా డీఎఫ్ఓతో మాట్లాడారు.

ఆర్అండ్‌బీ పనులపై..

ఆర్అండ్‌బీ పనులలపై కలెక్టర్ సమీక్షించారు. 350 మీటర్ల రాఘవపట్నం రోడ్డుకు బీటీ వేయాలని కలెక్టర్ సూచించారు. కొండాయి నుంచి ఊరట్టం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు అటవీశాఖ అధికారులు అడ్డుపడుతున్నారని కలెక్టర్‌కు చెప్పారు. ఈవిషయంపై కలెక్టర్ డీఎఫ్ఓ కిరణ్‌తో చర్చించారు. రిజర్వ్ ఫారెస్టులో బీటీ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాలని డీఎఫ్ఓ తెలిపారు. ఐదు కల్వర్టులను పూర్తి చేసి, అనుమతి వచ్చిన తర్వాతే రోడ్డు పనులు చేపట్టాలని కలెక్టర్ చెప్పారు. పస్రా నుంచి మేడారం వరకు పవర్, పేపర్ ప్యాచ్ వర్క్ పూర్తయినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జాతరలో బారికేడ్ల ఏర్పాట్లపై కలెక్టర్‌పై అడిగి తెలుసుకున్నారు. చిలుకలగుట్ట నుంచి సమ్మక్క ఆర్చీ వరకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులతో చర్చించారు.

రైతులకు సహకరించాలి

రైతుల భూముల్లో రోడ్డుకు ఆనుకుని ట్రంచ్ కొట్టొద్దని, ఐదు మీటర్ల దూరం వదిలేసి ట్రంచ్ కొట్టేలా చూడాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రోడ్ల వెంట ఉన్న రైతుల భూములను వ్యాపార సముదాయాల కోసం అద్దెకు ఇచ్చే అవకాశం కల్పించాలన్నారు. దేవాదాయశాఖ, శానిటేషన్, ట్రాన్స్‌కో, వైద్యశాఖ పనుల ఏర్పాట్లపై కలెక్టర్ ఆరా తీశారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో కొత్త స్థలంలో కూడా విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్, మరుగుదొడ్ల పనులపై ప్రత్యేకంగా వారం రోజుల్లో సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జాతరలో వైద్య సేవలు, క్యాంపుల ఏర్పాట్లపై డీఎంహెచ్ఓతో కలెక్టర్ చర్చించారు.

బ్లూ బుక్ తయారు చేయాలి

2018 జాతర అనంతరం పలు అభివృద్ధి పనులపై ఆయశాఖల అధికారులు బ్లూ బుక్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. జాతరలో భక్తులకు ఎదురైన ఇబ్బందులు, భవిష్యత్ జాతరలో పనులపై అధికారులు తమ ఆలోచనల మేరకు ప్రణాళిక తయారు చేయాలని పేర్కొన్నారు. దీంతోపాటు జాతరలో ప్రతి శాఖ పనికి సంబంధించిన ఫొటోలను కూడా తీయాలని వివరించారు. బ్లూ బుక్‌పై తయారీ ఫిబ్రవరిలో ఆయా శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పీఓ చక్రధర్‌రావు, ములుగు సబ్ కలెక్టర్ గౌతమ్‌కుమార్, డీఎఫ్ఓ రవికిరణ్, ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి, డీటీడీఓ మంకిడి ఎర్రయ్య, డీఎంహెచ్ఓ అలెం అప్పయ్య పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం జాతరలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని డీపీఓ చంద్రమౌళి అన్నారు. మేడారంలో మంగళవారం ఆయన పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. స్నానఘట్టాలపై చెత్తాచెదారం, పాకురు తొలగించేందుకు ముందుగా బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. మేడారంలోని ఏ ఏ ప్రాంతాల్లో చెత్త సేకరిస్తున్నారని పంచాయతీ కార్యదర్శులను అడిగారు. భక్తులు, అధికారులు మెచ్చేలా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సుబాహనొద్దీన్ ఉన్నారు.

పార్కింగ్ స్థలాలను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ

ఎస్ఎస్‌తాడ్వాయి: జాతరలో పార్కింగ్ స్థలాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ రాజమహేంద్రనాయక్, వరంగల్ అడిషనల్ డీసీపీ మురళి మంగళవారం పరిశీలించారు. వెంగ్లాపూర్ నుంచి మొదలుకుని మేడారం వరకు అటవీశాఖ, పోలీసు శాఖ సిద్ధం చేస్తున్న పార్కింగ్ స్థలాలను వారు సందర్శించారు. పార్కింగ్ స్థలాల ఏర్పాట్లపై అడిషనల్ ఎస్పీ స్థానిక అధికారులకు తగిన సూచనలు చేశారు. విశాలమైన ప్రదేశాల్లో పార్కింగ్ స్థలాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి, పస్రా సీఐ బాలాజీ, ఎస్సై కరుణాకర్‌రావు ఉన్నారు.

మేడారం కళకళ

ఎస్ఎస్‌తాడ్వాయి: అభివృద్ధి పనులతో మేడారం కళకళలాడుతోంది. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.80.55 కోట్ల నిధులతో ఆయా శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. నిన్నామొన్నటి వరకు కుగ్రామంగా ఉన్న మేడారం ప్రస్తుతం పట్టణ శోభ సంతరించుకుంది.


ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్మించిన గదులు



సింగరేణి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సులభ్ కాంప్లెక్స్, నూతనంగా నిర్మించిన సబ్ స్టేషన్


స్నాన ఘాట్టాల వద్ద ఏర్పాటు చేసిన బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్



నిర్మాణమవుతున్న ఆర్చీ


మేడారంలో నిర్మిస్తున్న ట్రైబల్ మ్యూజియం

మేడారంలో ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ అధికారులు కోటి రూపాయలతో ట్రైబల్ మ్యూజియం నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో చేపట్టిన మ్యూజియం పనులు 75 శాతం పూర్తికావొచ్చాయి. సంవత్సరాలుగా కొనసాగుతున్న మ్యూజియం పనులు ఓ కొలిక్కి రావడంతో ఆదివాసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గిరిజనుల పనిముట్లు, గిరిజన సంస్కృతీసంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఆనవాళ్లను మ్యూజియంలో ఏర్పాటు చేయనున్నారు. మేడారం సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ మ్యూజియంగా అధికారులు నామకరణం చేశారు.

- మేడారంలో ముస్తాబవుతున్న ట్రైబల్ మ్యూజియం
- రూ. కోటితో పనులు
- గ్రామాల్లో పర్యటిస్తున్న ఐటీడీఏ బృందం
- గిరిజన వస్తువుల సేకరణ షురూ

ఎన్నాళ్లకెన్నాళ్లకు..

ఏటూరునాగారం:

పూర్వ కాలంలో గిరిజనులు వాడిన పనిముట్లు, దేవతల ప్రతిమలు, కట్టెతో తయారు చేసుకున్న సామగ్రిని సేకరించేందుకు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏజెన్సీ గ్రామాల్లో పర్యటిస్తోంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ సెంట్రల్ గిరిజన మ్యూజీఎం కీపర్‌గా పనిచేస్తున్న శంకర్‌రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పెసా కన్వీనర్ కొమురం ప్రభాకర్, ఆర్ఓఎఫ్ఆర్ డీటీపీ ఆపరేటర్ పెనక ప్రభాకర్, హైదరాబాద్ మ్యూజియానికి చెందిన రామకృష్ణ పది రోజుల నుంచి ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయి, వాజేడు, వెంకటాపురం(కే) మండలాల్లో తిరిగి ప్రత్యేకంగా తయారు చేసిన గిరిజన సామగ్రిని సేకరించారు. మరో 20 రోజులపాటు తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ గిరిజన ప్రాంతాలను సందర్శించి ప్రత్యేక సామగ్రిని కూడా సేకరించనున్నారు. జాతర జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరుగనుంది. జాతర ప్రారంభంలోపే మ్యూజియాన్ని ప్రారంభించనున్నారు.

కమిటీ ఏర్పాటు..

మ్యూజియంలో ఎలాంటి వస్తువులు, ఏ విధంగా అమర్చాలనే విధివిధానాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. మ్యూజియానికి చైర్మన్‌గా జిల్లా కలెక్టర్ మురళి, వైస్ చైర్మన్‌గా ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు, కన్వీనర్‌గా హైదరాబాద్ మ్యూజియం క్యూరేటర్ సత్యనారాయణ, కమిటీ సభ్యులుగా మేడారం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, మేడారం ట్రస్టు చైర్మన్ కాక లింగయ్య వ్యవహరిస్తారు. వీరి అనుమతితోనే మ్యూజియంలో గిరిజన సంస్కృతీసంప్రదాయాలను చూపించే వస్తువులు నిక్షిప్తం చేయనున్నారు. ఇందుకోసం రూ.30 లక్షల నిధులు మంజూరయ్యాయి.



వస్తువులను సేకరిస్తున్న అధికారులు


పప్పు దినుసులు దంచుకునే రోలు



ఇప్పపువ్వు బుట్ట


కొడవలి


వస్తువులను కొనుగోలు చేస్తున్న అధికారులు


డోలు


రోకళ్లు


దేవతల పడగ

నిధుల మంజూరు ఇలా..

గిరిజనుల వస్తువుల సేకరణకు	రూ. 3 లక్షలు
గిరిజనులకు కళాకృతుల ఏర్పాటు	రూ. 17.50 లక్షలు
దేవతల ప్రతిమల ఏర్పాటుకు	రూ. 50 వేలు
కళారూపాల చిత్రాలకు	రూ.1.25 లక్షలు
ఫొటో ఎగ్జిబిషన్‌కు	రూ.1 లక్షలు
ఆడియో, వీడియో చరిత్ర	రూ. 50 వేలు
జాతర ప్రాముఖ్యతను వివరించే పుస్తకం	రూ. 50 వేలు
గ్యాలర్స్, షోకేజ్‌ల ఏర్పాటుకు	రూ.4.75 లక్షలు
రవాణా ఖర్చులకు	రూ. 1 లక్ష


భూపతిపూర్ గిరిజనులతో మ్యూజియం వస్తువుల సేకరణ బృందం